వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 04, ఆగష్టు 2024 16 పేజీలు



# కబ్జాదారుల కోరల్లో పల్లె భూములు



2 లో..

హన్మకొండ/వరంగల్/సంగెం, ప్రభాతవార్త: ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు కర్‌చిఫ్ వేసుడే అనే చందంగా పట్టణ భూములతో పాటు విలువైన పల్లె భూములను సైతం కబ్జాదారులు భూములను కాజేస్తున్నా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కబ్జాలను నివారించిన నాథుడే కరువయ్యాడు. పట్టణాల్లో, పల్లెల్లో గూడు లేని నిరుపేదలకు గుంట భూమి ఇవ్వరు కానీ... రాజకీయ పలుకుబడి కలిగిన ఓ ఎమ్మెల్యే అనుచరులు మాత్రం కోట్ల రూపాయలు విలువైన గ్రామకంట్ల భూములను దర్జాగా కబ్జా చేసి ఫ్లాట్లుగా మార్చి అక్రమ నిర్మాణాలు చేపట్టినప్పటికి రెవిన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

- రూపాయలు కోట్ల విలువైన గ్రామకంఠం భూములను మింగిన గనులు
- సర్వే చేసి ప్రభుత్వ భూమిగా గుర్తించినా... అక్రమ నిర్మాణాలు తొలగించని వైనం
- తీగరాజుపల్లిలో భూదందాలను ప్రోత్సహిస్తున్నది ఎవరు
- రెవిన్యూ అధికారులు వెంటనే స్పందించాలి
- తీగరాజుపల్లి ప్రజల విజ్ఞప్తి
- కబ్జాకు చేసిన గులాబి నేత నుండి ముడుపులు తీసుకున్నదెవరు..?
- అమ్మిన అగ్రిమెంట్ పత్రంపై సంతకాలు ఎవరివి.. తేలాల్సి ఉంది...?
- గ్రామస్తుల డిమాండ్

## నేనింతే...'వర్దయ్య' నాలెక్కలెందో చూసుకుంటా..



2లో..

- నేనెవ్వరీ మాట వినేదిలేదు, ఎవ్వరైనా డొంట్ కేర్
- నాపద్దతిలొనే నడ్చుకుంటా, ఎవ్వరికి బయపడేది లేదు
- మండల మయూరి సమాఖ్య వార్షిక మహాసభ ఏర్పాట్లలో బైటపడ్డ వెలుగు ఏపిఎం ప్రవర్తనా విధానంపై... ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ ఆగ్రహం
- వెలుగు కార్యాలయంలో మహాసభ వాయిదా వేసిన వైనం

## భూపాలపల్లి అభివృద్ధికి కృషిచేస్తాం...



2లో..







## నర్సంపేటలో భారీగా గంజాయి పట్టివేత



2లో..

**వివరాలను వెల్లడించిన సీపీ అంబర్‌కిషోర్ ఝూ**

నర్సంపేట, ప్రభాతవార్త: నర్సంపేటలోని మల్లంపల్లి రోడ్డులో శనివారం మధ్యాహ్నం పోలీసులు భారీగా గంజాయిని పట్టుకున్నారు. సుమారు 256 కిలోల గంజాయి రూ.64లక్షలు ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. ఇందుకు సంబందించిన వివరాలను వరంగల్ సీపీ పత్రికలకు వెల్లడించారు.


















# కబ్జాదారుల కోరల్లో పల్లె భూములు





మొదటి పేజీ తరువాయి

వరంగల్ జిల్లా సంగెం మండలం తీగరాజుపల్లి గ్రామ ఎన్‌టీఆర్, శివాజీచౌరస్తాలో నాలుగు రోడ్ల కూడలిలో ప్రధాన హైవే రహదారిని ఆనుకొని ఉన్న తీగరాజుపల్లి గ్రామ రెవిన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 563లో గల సుమారు 10గుంటల భూమిని ఓ కబ్జాకోరు కాజేసి ప్లాట్లుగా మార్చి కోటి రూపాయలకు పైగా కొల్లగొట్టినప్పటికి అవి ప్రభుత్వ భూమిలో ఉన్నాయని సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేసినప్పటికి అక్రమ నిర్మాణాలు కూల్చడం కానీ, కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా రెవిన్యూ అధికారులను కబ్జాలను ప్రోత్స హిస్తున్నారనే విమర్శలు గ్రామస్తులు బహిరంగంగానే చర్చించుకుంటు న్నారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆదేశాల మేరకు కోట్ల రూపాయల విలువైన తీగరాజుపల్లి గ్రామ కంట్లభూమిని కాపాడాలని ఎమ్మెల్యే గతంలోనే ఆదేశాలు ఇచ్చిన విషయం విధితమే కాగా రెవిన్యూ అధికారులు సర్వే చేయగా అక్రమ నిర్మాణం గ్రామకంట్ల భూమిలోనే ఉన్నాయని తేలినప్పటికి ఇప్పటి వరకు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని గ్రామస్తులు మండిపడుతున్నారు. గత బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ప్రోత్సాహంతో గ్రామానికి చెందిన ఓ గులాబి పార్టీ మండల నేత మాజీ ఎంపిపి గ్రామ పెద్దల సమక్షంలో బహిరంగానే ప్లాట్లు చేసి అమ్మడం అందులో కొందరికి నజరాలు ఇవ్వడం పట్ల గ్రామస్తులు గుర్రుమంటున్నారు. ఎవరు కబ్జాదారున్ని ప్రోత్స హించారు...? గ్రామ కంట్ల భూమి విక్రయ అగ్రిమెంట్‌పై ఎవరెవరు అగ్రిమెంట్ చేశారో..? ఈ కబ్జాలో ఎవరి పాత్ర ఎంత ఉందో తేలాల్సి ఉందని గ్రామస్తులు కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే గ్రామ పంచాయతీ సిబ్బంది కానీ, రెవిన్యూ అధికారులు కానీ కల్లు లేని కబోదిలా చూస్తూ గమ్మున ఉన్నారని ఎందుకు అక్రమ నిర్మాణాలను తొలగించలేదనే ప్రశ్నలు తీగరాజుపల్లి గ్రామస్తులు ప్రశ్నలు వేస్తుండటం గమనార్హం.

**కలెక్టర్ గారు స్పందించండి...**

ఇట్టి భూకబ్జాలపై అక్రమ నిర్మాణాలపై గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతలు నాటి వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్‌రెడ్డికి సంగెం రెవిన్యూ అధికారికి వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేసి నెలలు గడిచినప్పటికి చర్యలు తీసుకోవడంలో ఎందుకు ముందుకు రావడం లేదని ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు.

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు కరుజుగుత్త గోపాల్‌రావు....**

తీగరాజుపల్లి భూకబ్జాలపై వార్త జాతీయ దినపత్రికలో వస్తున్న కథనాలపై తీగరాజుపల్లి గ్రామ పెద్దలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కరుజుగుత్త పెద్దగోపాల్‌రావు స్పందిస్తూ తీగరాజుపల్లి గ్రామ చావడిలో నాలుగు ప్రధాన రహదారుల కూడలిని ఆనుకొని ఉన్న సుమారు ఎకరా 26 గుంటల విలువైన గ్రామకంట్ల భూమిని సుమారు 15గంటల వరకు కబ్జా చేసి దర్జాగా అమ్మారని ఇప్పుడు ప్రస్తుతం ధర గుంటాకు 20లక్షలు ఉందని గ్రామ అవసరాలకు ఉండా ల్సిన భూమిపై



కన్నేసిన కబ్జాదారులపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ భూమిని కాపాడి గ్రామ అవసరాల కోసం దానిని వాడుకునే విధంగా అధికారులు చొరవ చూపాలని దీనిపై శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్‌రెడ్డి స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

**తీగరాజుపల్లి గ్రామ పెద్దలు దొనికెల మొండయ్య...**



తీగరాజుపల్లి గ్రామ ప్రజల సౌకర్యార్థం గ్రామ కంట్ల పరిధిలో ఉన్న భూములను కాపాడాలని గ్రామస్తులు మొరపెట్టుకున్న రాజకీయ అండదండలతో గత బిఆర్ఎస్ పాలనలో విలువైన ప్రభుత్వ భూమిని కాజేసి కోట్లు దండుకున్నారని పలుమార్లు అధికారులకు విన్నవించినా కబ్జాదారులదే పైచేయిగా మారిందని ఇదేమిటని ప్రశ్నించిన గ్రామస్తులను రాజకీయ పలుకుబడితో గతంలో అనిచివేశారని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులు భూకబ్జాలను ఆపాలని గ్రామ కూడలిలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను తొలగించాలని గ్రామానికి రెవిన్యూ రాబడిగా ఉన్న స్థలంలో గ్రామ పంచాయతీ పక్కాన షెడ్లు నిర్మించి కిరాయికి ఇస్తే గ్రామ రెవిన్యూ పెరుగుతుందని తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఇప్పటికైనా వెంటనే ఉన్నతాధికారులు గ్రామకంట్ల భూములను కాపాడాలని రెవిన్యూ అధికారులు నోటీసులు ఇచ్చి తొలగించాలని గ్రామ స్పెషల్ ఆఫీసర్, గ్రామ కార్యదర్శి ఈ కబ్జాపై స్పందించి చర్యలు తీసుకోవాలని దొనికెల మొండయ్య కోరారు.

# నేనింతే...'వర్దయ్య' నాలెక్కలెందో చూసుకుంటా..

**నెల్లికుదురు,ఆగష్టు 3, ప్రభాతవార్త**

పట్టణేతర ప్రాంతాలలో నివసించే ప్రజల ఆర్థిక వనరులు, జీవించటానికి అవసరమైన అవసరాలు లేని స్థితిలో ఉన్న పరిస్థితులను సూచించేదే గ్రామీణ పేదరికం.గ్రామీణ ప్రాంతాల్లో పేదరికాన్ని నివారించడానికి చట్టపరమైన,సామాజిక రక్షణ పరంగా గ్రామాల్లోని మహిళలతో స్వయం సహాయక పొదుపు సంఘాలు ఏర్పాటు చేసి,సంఘాల ద్వార మహిళలు వారి కుటుంబాల ఆర్థిక ఎదుగుదలకు వారికి ఇష్టమైన వ్యాపారాలు పెట్టుకుని ఎదిగేందుకుగాను ప్రభుత్వంబ్యాంక్ లింకేజీల ద్వార రుణాలు ఇచ్చి,వారు చేసుకునే వ్యాపారాల ద్వారే వచ్చే ఆదాయాన్ని నెలనెల రికవరీలతో బ్యాంక్‌లో జమచేసుకునేందుకు వ్యసులుబాటు కల్పిస్తుంది,ఈ కార్యక్రమా లను నిరంతరంగా నడిపించడంకొ ఉండే కార్యాలయమే వెలుగు కార్యాలయం, కార్యాలయ అధికారే ఏపిఎం.ఈ ఏపిఎం చేతిలోనే నెలనెల,వార్షిక జమ,ఖర్చులు సంఘాల నిర్వాహణ మొదలైన కార్యక్రమాలు జరుగుతుంటాయి.కాగ సంవత్సరానికి ఒక్కసారి మండలంలోని అన్ని గ్రామాల మహిళా సంఘాల ద్వార మండల సమాఖ్యలో జమైన,ఖర్చైన జమ,ఖర్చులు,నిల్వల 2023..24 వార్షిక నివేదిక ద్వార వార్షిక మహాసభను మయూరి మండల సమాఖ్య కార్యవర్గం ఆధ్వర్యంలో వెలుగు కార్యాలయంలో శనివారం ఏపిఎం వర్దయ్య నేతృత్వంలో నిర్వహించారు. వార్షిక మహాసభకు ఆహ్వానితులుగా అధికారులతో పాటుగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్‌ను ఆహ్వానించారు.ఈ క్రమంలో సంఘాలలోని కొంతమంది ప్రతినిదులతోపాటు నాయకులు ఎమ్మెల్యే వస్తున్నారు,వార్షిక మహాసభను గదిలో కాదు బైయటిస్థలంలో ఏర్పాటు చేయండి బాగుండదు అని సలహాలు ఇచ్చినా పట్టించుకోకుండా నేనింతే..నేనెవ్వరు చెప్పినా విను డోంటొకేర్ అనేరీతిలో ఏర్పాటు చేశారని పలువురు చెప్తుండగా వినకుండా ఏర్పాటు చేశాడని పలువురు ఆరోపిస్తున్నారు.ఇది ఇలా ఉంటే ఈ వార్షిక మహాసభకు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చిన ఎమ్మెల్యే అసెంబ్లీ సమావేశాలు లేనందున నేరుగా హైద్రాబాద్‌నుండి మండల సమాఖ్య వార్షిక మహాసభకు విచ్చేసిన ఎమ్మెల్యేకు అందుకు బిన్నంగా ఊహించని విధంగా సమావేశం ఏర్పాట్లు ఉండటం,సమావేశంలో కనీసం సమావేశానికి వచ్చిన మహిళలు కూర్చుండే సీట్లులేక నిలవడి ఉండటం,ఇరుగు గదిలో నిర్వహించడంను చూసిన ఎమ్మెల్యే ఏపిఎం వర్దయ్యపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ,తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచితబస్సు సౌకర్యం,రూ. 5వందలకే గ్యాస్,గృహజ్యోతి,గృహలక్ష్మిలతో పెద్దపీటవేస్తు గౌరవిస్తుంటే ఇక్కడ మీరు మాత్రం మహిళా సంఘాల సమావేశంలో మహిళలు కూర్చుండే వీలు లేకుండా మీఇష్టం వచ్చినట్లు సమావేశం నిర్వహిస్తారా....మీ పద్ధతి మార్చుకోవాలని..ఈ వార్షిక మహాసభకు అన్ని ఏర్పాట్లు చేశాక,గదుల్లో కాకుండా విశాల ప్రాంగణంలో నిర్వహించడం కోసం వాయిదా వేయడని హుకుం జారీచేశారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ విలేకరులతో మాట్లాడుతూ....వార్షిక మహాసభ ఏర్పాట్లలో ఏపిఎం నిర్లక్ష్యం వహించాడని,మహిళా సంఘాల సమావేశంలో కనీసం మహిళలు కుర్చోవడానికి కుర్చీలు ఏర్పాటు చేయకపోవడమే నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.విధుల నిర్వాహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

**ఎమ్మెల్యే ఈ సమావేశానికి వస్తారనుకోలేదు : ఏపిఎం**

మండల మయూరి సమాఖ్య ఆధ్వర్యంలో వార్షిక మహాసభ ఉందని,ఈ వార్షిక మహాసభకు స్థానిక తహశీల్దార్,ఎంపిడిఓతోపాటు ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్‌ను ఆహ్వానించామని,కానీ ఈ వార్షిక మహాసభకు ఎమ్మెల్యే వస్తారో,రారో అనే క్రమంలో విశాలమైన ప్రదేశంలో సమావేశాన్ని ఏర్పాటు చేయలేకపోయామని,కేవలం సంఘానికి ముగ్గురి చొప్పున మాత్రమే సమావేశానికి పిలిచినందున వెలుగు కార్యాలయంలోనే ఏర్పాటు చేశాం,ఐనా మా బడ్జేకు బట్టి,ఖర్చులను బట్టి సమావేశాన్ని ఏర్పాటు చేసుకుంటాం..ఇందులో ఏముంది నేనేమీ అవినీతి చేయలేదు.సమావేశాన్ని మరోసారి నిర్వహిస్తాం.

# భూపాలపల్లి అభివృద్ధికి కృషిచేస్తాం...

**ప్రజలు దీవెనలతో రేవంత్ ప్రభుత్వం, ఇందిరమ్మ రాజ్యం వచ్చింది..**

**ప్రభుత్వం మొదటి విడతలో 4.50 లక్షల ఇళ్లు కట్టిస్తుంది.**

**భూపాలపల్లి, ములుగు ప్రాంతానికి సాగు నీటి అవసరాలు తీర్చడానికి ప్రణాళికలు రూపోందిస్తాం...**

**మంత్రులు సీతక్క, దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే గండ్ర**

**మైలారంలో ఇండస్ట్రీయల్ పార్క్ శంకుస్థాపన**

**ప్రభుత్వం మొదటి విడతలో 4.50 లక్షల ఇళ్లు కట్టిస్తుంది.**

**భూపాలపల్లి, ములుగు ప్రాంతానికి సాగు నీటి అవసరాలు తీర్చడానికి ప్రణాళికలు రూపోందిస్తాం....**

**భూపాలపల్లి, ములుగు ప్రాంతానికి సాగు నీటి అవసరాలు తీర్చడానికి ప్రణాళికలు రూపోందిస్తాం..**

**భూపాలపల్లి అభివృద్ధి, ములుగు ప్రాంతానికి సాగు నీటి అవసరాలు తీర్చడానికి ప్రణాళికలు రూపోందిస్తాం..**

**మంత్రులు సీతక్క,దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే గండ్ర**

**మైలారంలో ఇండస్ట్రీయల్ పార్క్ శంకుస్థాపన**

**గణపురం, ఆగష్టు 3, ప్రభాతవార్త**

ప్రజల దీవెనలతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు, సీతక్క, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని మైలారం గుట్టపై 60 ఎకరాల స్థలంలో ఇండస్ట్రియల్ పార్క్ పనులను రాష్ట్ర మంత్రులు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులతో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు... అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధ్యక్షత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క మాట్లాడుతూ...ఉద్యోగాల వేటలో చాలా మంది యువకులు, ప్రజలు ఉపాది కోసం పట్టణాలకు వెళ్తున్నారని తెలిపారు. మంత్రి శ్రీదర్ బాబు నాయకత్వములో మారుమూల ప్రాంతాలలో ఇండస్ట్రీస్ ఏర్పాటు చేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.భూపాలపల్లి ఇండస్ట్రీయల్ పార్క్ రావడం సంతోషమని, ఇండస్ట్రీయల్ వలన భూపాలపల్లి యువతకు ఉద్యోవకాశాలు లభిస్తాయని తెలిపారు. ములుగులో కూడా ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటుకు నేషనల్ స్థల సేకరణ చేస్తున్నామని అన్నారు ఉద్యోగం కోసం మీ తెలంగాణ ఉద్యమం అని చెప్పి పది సంవత్సరాలుగా ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదని, ధరణి తెచ్చి ఎందరినో ఇబ్బందులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమాతను తెచ్చి విజయవంతంగా ఏర్పాటు చేస్తున్నార్నారు. ధరణి తెచ్చి ఎందరినో ఇబ్బందులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమాతను తెచ్చి విజయవంతంగా ఏర్పాటు చేస్తున్నారని, జాబ్ క్యాలెండర్ తీసుకువచ్చి నిరుద్యోగులకు స్కిల్ ఇండియా ద్వార యువతకు ఉద్యోగకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పి కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ వెంకటేశర్వర్లు, జిల్లా అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేటలో భారీగా గంజాయి పట్టివేత

మొదటి పేజీ తరువాయి

నర్సంపేట నుంచి భారీ స్థాయిలో గంజాయిని నలుగురు అంతరాష్ట్ర స్మగ్లర్లు తరలిస్తున్నారని తెలుసుకున్న టాస్క్‌ఫోర్సు పోలీసులు, స్థానిక పోలీసులు సంయుక్తంగా దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో భూపాలపల్లి జిల్లా గొర్లవీడుతండాకు చెందిన బానోతు బాబు, కుమారస్వామి, నేరేడుపల్లికి చెందిన నన్నూరి కుమారస్వామి, ఆదేవిధంగా మరో ముగ్గురు నిందితులు జెలేందర్, ఆంగోతు రాజేందర్, ముకుందర్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. అరెస్టు కాబడిన నిందితులు బానోతు బాబు, కుమారస్వామి, నన్నూరి కుమారస్వామిలు కారు డ్రైవర్‌గా జీవనం కొనసాగిస్తుండగా మిగతా నింధితులతో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం కాస్త స్నేహంగా మారి వీరందరు సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో గత కొద్ది రోజులుగా ఆంధ్రప్రదేశ్‌లోని దొంకరాయి పరిసర ప్రాంతాల నుంచి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు రహస్యంగా తరలించి అధిక ధరలకు విక్రయించేవారు. ఇదేతరహాలో దొంకరాయిలోని ముకుంద్‌తో పరిచయం ఏర్పడి మిగత నిందితులతో కలిసి దొంకరాయి గ్రామంలో 250 కిజీల గంజాయిని కొనుగోలు చేసి దానిని 2 కిలోల చొప్పున 128 ప్యాకెట్లలో ప్యాక్ చేసి కారులో ఎవరికి అనుమానం రాకుండా భద్రచరిచి దొంకరాయి నుంచి భద్రాచాలం, మహబూబాబాద్ మీదుగా నర్సంపేట నుంచి తరలిస్తున్నట్లు పోలీసులకు పక్కా సమచారాం అందడంతో టాస్క్‌ఫోర్సు, స్థానిక పోలీసులు కమలాపురం క్రాస్‌రోడ్డు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో బానోతు బాబుకుమారస్వామి, జెలేందర్ గతంలో కూడా గంజాయి స్మగ్లింగ్ చేస్తుండగా పట్టుబడ్డారని తెలిపారు. గంజాయిని స్మగ్లింగ్ చేయడంలో ప్రతిభకనబర్చిన టాస్క్‌ఫోర్సు మధుసూధన్, నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్, టాస్క్‌ఫోర్సు ఇన్‌స్పెక్టర్ సార్ల రాజు, నర్సంపేట సిఐ రమణమూర్తి, టాస్క్‌ఫోర్సు ఆర్ఎస్ఐలు శరత్‌కుమార్, భానుప్రకాష్, రఘుపతి తదితరులను సీపీ అభినందించారు.

# గుడుంబా కాచినా అమ్మినా కఠిన చర్యలు

గూడూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త

గుడుంబా తయారు చేసినా, అమ్మినా, రవాణా చేసినా సదరు వ్యక్తులపై కొత్త చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గూడూరు పోలీస్, ఎక్సైజ్ సిఐలు బాబురావు, భిక్షపతిలు అన్నారు. పోలీస్, ఎక్సైజ్‌శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న ఎర్రకుంటతండా, సురేష్‌నగర్ గ్రామాల్లో శనివారం గుడుంబా దాడులు నిర్వహించారు. దాడుల్లో గుడుంబా, నాటుసారాయి స్వాధీనం చేసుకున్న అనంతరం ఆయా గ్రామవాసులను సమావేశ పరచి సిఐలు మాట్లాడారు. గుడుంబా తయారీ, అమ్మకాలే కాకుండా తయారీకి అవసరమైన బెల్లం, పటిక విక్రయాలు చేసినా, రవాణా చేసినా భాధ్యులపై కేసులు నమోదవుతాయని, చట్ట పరంగా కఠిన శిక్షలకు గురవుతారని అన్నారు. గంజాయి, డ్రగ్స్ సేవనం వల్ల యువత చెడిపోతున్నదని, అలాంటి చెడు అలవాట్ల జోలికి పోకుండా బాగా చదువుకొని సన్మార్గంలో నడవాలని కోరారు. దాడుల్లో భాగంగా రెండు గ్రామాల్లో గుడుంబా తయారీ కొరకు పెద్దపెద్ద డ్రమ్ముల్లో సిద్దం చేసి ఉంచిన బెల్లం పానకం బయటకు తీసి ధ్వంసం చేసారు. మొత్తం 2వేల లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు




అధికారులు తెలిపారు. అదేవిధంగా 60 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని ఇందుకు భాధ్యులైన ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీరిలో ఎర్రకుంటతండకు చెందిన జాటోతు నగేష్, బానోతు రాంజీ, సునిత, మంగమ్మ, లావుడ్య సక్రు, సురేష్‌నగర్‌కు చెందిన మూడు భద్రి ఉన్నారని తెలిపారు. ఈ దాడుల్లో గూడూరు పోలీస్ ఎస్ఐ సిహెచ్ నగేష్, పోలీసు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.




## గిరిజనమోర్చా జిల్లా అధ్యక్షుడిగా మోతీలాల్

గూడూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త



బిజెపి గిరిజనమోర్చా జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని ఏపూరు గ్రామానికి చెందిన వాంకుడోతు మోతీ లాల్ నియామకమయ్యారు. ఈమేర కు శనివారం హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో గిరిజ నమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్‌నాయక్ ఈ నియామక ఉత్తం ్వలను మోతీలాల్‌కు అందజేసా రు. ఇంతకుముందు మోతీలాల్ రెండేళ్ల పాటు బిజెపి మండల అధ్యక్షుడిగా కొనసాగారు. ఈ సందర్భంగా మోతీలాల్‌ను గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కాగా తన నియామకానికి సహకరించిన నాయకులకు మోతీలాల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి, మాజీ ఎంపిపి చెల్పూరి వెంకన్నతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలండర్ ప్రకటన హర్షణీయం

కేసముద్రం, ఆగస్టు 3, ప్రభాతవార్త



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే జాబ్ క్యాలండర్ విడుదల చేయడం హర్షణీయమని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యకక్షుడు పెరుమాండ్ల చరణ్‌గౌడ్ అన్నారు. జాబ్ క్యాలండర్ ద్వారా రాష్ట్ర యువత భవిష్యత్తుకు ఒక భరోసా ఏర్పడుతుందన్నారు. జాబ్ క్యాలండర్ విడుదల పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ ఎన్ఎస్‌యుఐ మండలశాఖ ఆధ్వర్యంలో శనివారం కేసముద్రం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. రాష్ట్రంలో పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి జాబ్ క్యాలండర్ ప్రకటించడంలో విఫలమయ్యారన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రజలకిచ్చిన హామీలను వరసక్రమంలో అమలు చేస్తూ వస్తున్న క్రమంలో జ్యాబ్ క్యాలండర్‌ను కూడా విడుదల చేసి నిరుద్యోగ యువత పట్ల కాంగ్రెస్‌పార్టీకి ఉన్న చిత్తశుద్దిని వెల్లడించిందన్నారు. జాబ్ క్యాలండర్ విడుదల వల్ల నిరుద్యోగుల పదేండ్ల కలలు సాకారం కానున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పక్షాన నిలబడి పని చేసే పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షుడు సముద్రాల మహేష్, మండల ఉపాధ్యక్షుడు చింటు, కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్, నాయకులు నూనె ప్రశాంత్, అచ్యుత్, ఉదయ్ పాల్గొన్నారు.

## అమీనాపురంలో విద్యుత్‌శాఖ పొలంబాట

కేసముద్రం, ఆగస్టు 3, ప్రభాతవార్త



కేసముద్రం పట్టణ శివారులోని అమీనాపురం గ్రామంలో శనివారం విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ విద్యుత్ డిఇ పెరుమళ్లపెల్లి విజ య్‌కుమార్ రైతులతో మాట ్లాడారు. విద్యు త్‌శా ఖ-పొలం బాట ము ఖ్య ఉద్దేశ్యం గురించి వివరించారు. వ్యవసాయ భూముల్లో ఒరిగి ఉన్న విద్యుత్ స్థంభాలను, కిందకు వేలాడుతూ ఉన్న విద్యుత్ లైన్లను సరి చేయడమే ఈ కార్యక్రమ లక్ష్యం అని తెలిపారు. ప్రతి రైతు భద్రతా సూత్రాలను పాటించాలని, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. మొటార్లకు తగిన సామర్థ్యంగల కెపాసిటర్స్‌ను ఉపయోగించాలన్నారు. ప్రయోగాత్మకంగా కొన్ని కెపాసిటర్లను మోటార్లకు అమర్చి వాటి పని తీరును చూపించారు. ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. శనివారం నాటి పొలం బాటలో మూడు ఒరిగిన విద్యుత్ స్థంభాలను సరి చేసారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, దస్రునాయక్, విద్యుత్ ఎడిఇ శ్రీనివాసులు, ఎఇలు రాజు, శశిధర్, సబ్ ఇంజనీర్ కరుణాకర్, ఉపేందర్, శ్రీను, ఐలేశ్వర్, విజయ్, కృష్ణ, నరేష్ పాల్గొన్నారు.

## వాన కోట్లు పంపిణి చేసిన కాంగ్రెస్‌నాయకుడు

గూడూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త



గూడూరు గ్రామపంచాయతి సిబ్బందికి, స్థానిక ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు ఆధ్వర్యంలో రెయిన్ కోట్లు పంపిణి చేసారు. ఈమేరకు శనివారం బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఈ పంపిణి ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా కొమ్మాలు మాట్లాడుతూ రోడ్లపై పొద్దంతా విధులు నిర్వహించే పంచాయతి కార్మికులకు ఈ వర్షాకాలం ప్రయోజనకరంగా ఉండే విధంగా ఉండేందుకు రెయిన్ కోట్లు పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా నిత్యం తమ ఆటోల ద్వారా వివిధ గ్రామాలు, సమీప పట్టణాలకు ప్రయాణీకులను చేరవేసే ఆటో డ్రైవర్లకు కూడా వర్షంలో తడవకుండా రెయిన్ కోట్లు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డిలతో పాటు ఆ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## ప్రమాదకర విద్యుత్ లైన్లను సరిచేయాలి

### ఆపరేషన్ ఎస్ఇ నరేష్

గూడూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త



ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్లను వెంటనే సరి చేయాలని విద్యుత్‌శాఖ మానుకోట జిల్లా ఆపరేషన్ విభాగం ఎస్ఇ నరేష్ స్థానిక విద్యుత్ అధికారులను, సిబ్బందిని కోరారు. గూడూరులో శనివారం మండలంలోని గూడూరు, అయోధ్యాపురం విద్యుత్ సెక్షన్ల పరిధిలోని సిబ్బందితో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ కోతలు లేకుండా మండలంలో విద్యుత్ సరఫరా కొనసాగించాలని ఆదేశించారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలన్నారు. ఈ వర్షాకాలంలో ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్లను గుర్తించి వెంటనే వాటిని సరి చేయాలని, తద్వారా ప్రమాదాల నివారణకు కృషి చేయాలని కోరారు. నిర్వహణకు సంబంధించిన పలు సూచనలు, సలహాలు అందజేసారు. సమావేశంలో డిఇఇలు విజయ్, హరిప్రసాద్, ఎడిఇ కవిత, ఎఎఓ రమేష్, ఎఇ అమ్ములు, సబ్ ఇంజనీర్లు, లైన్‌ఇన్స్‌పెక్టర్లు, ఎల్‌ఎంలు, జెఎల్‌ఎంలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన

గూడూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త



ప్రపంచ తల్లి పాల వారోత్సవాలలో భాగంగా శనివారం గూడూరు మేజర్ గ్రామపంచాయతి పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల టీచర్ల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈమేరకు గూడూరులోని అంగన్వాడీ కేంద్రంలో పంచాయతి పరిధిలోని గర్భిణీలు, బాలింతలను సమావేశ పరచి తల్లిపాల ఆవశ్యకత గురించి వివరించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులకు అన్నప్రసాన వేడుక నిర్వహించారు. కార్యక్రమాల్లో సూపర్‌వైజర్ కళావతి, అంగన్వాడీ టీచర్లు మంగమ్మ, రమ, సువర్ణ, ఈశ్వరి, ఉమ, ప్రకృత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ అధ్యక్షుడిగా శేఖర్

గూడూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త



గూడూరు టౌన్ ఆటో యూనియన్ నూతన కార్యవర్గ ఎన్నికలను శని వారం జరుపుకున్నారు. అధ్య క్షుడుగా దుర్గాల సోమశేఖర్, ప్రధా న కార్యదర్శిగా తొగరు ఎల్లయ్య, ఉపా ధ్యక్షులుగా దూకుంట్ల సమ్మయ్య, నరసింహచారి, సహాయ కార్య దర్శులుగా అషీద్, తూల్ల కృష్ణ, కోషా ధికారిగా శీలం యాకయ్య, గౌరవా ధ్యక్షుడుగా పొన్నం నర్సయ్య, కార్య వర్గ సభ్యులుగా మహమూ ద్‌పాషా, నగేష్, యాకుబ్, మోహ ్సిన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆటో యూనియన్ మండలశాఖ అధ్యక్షుడు తంగళ్లపల్లి కృష్ణ ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వ హించినట్లు ప్రకటించారు.

## మృతుని కుటుంబానాకి ఆర్థిక సహాయం...

*చిట్యాల, ఆగస్టు 03, ప్రభాతవార్త*

మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన మట్టేవాడ గట్టయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుమారుడు కిరణ్



బాల్యమిత్రులు కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ. 15వేల ఆర్థిక సహాయాన్ని అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో 2006బ్యాచ్ బాల్యమిత్రులు భానుచందర్, లక్ష్మణ్, శ్రీకాంత్, రమాకాంత్, సాంబయ్య, రాజేందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు ఎంపిక

*కాళేశ్వరం, ఆగస్టు 03, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండల కాళేశ్వరం గ్రామానికి చెందిన గంట శ్రీ చందన,



గట్టు దీక్షిత్ రాష్ట్రస్థాయి క్రీడ పాఠశాలకు ఎంపికయ్యారు. గత నెలలో హాకింపెట క్రీడ పాఠశాలలో జరిగిన ఎంపిక పోటీలలో పాల్గొని విజయం సాధించిన గంట శ్రీ చందన, ఆదిలాబాద్ గట్టు దీక్షిత్, హాకింపేట క్రీడ పాఠశాలలో సీటు సాధించినట్టు వారి తల్లిదండ్రులు తెలిపారు. భూపాలపల్లి జిల్లా నుండి ఇరువురు ఎంపిక కాగా ఇరువురు కూడా కాళేశ్వరం గ్రామానికి చెందిన వారే కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## నిబంధనల ప్రకారమే భూముల క్రమబద్దీకరణ...

### -రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*

నిబంధనల ప్రకారం భూమాల క్రమబద్దీకరణ ప్రకియన రానున్న మూడు నెలల కాలంలో (ఎల్.ఆర్.ఎస్) పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ నిర్వహణపై శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మున్సిపల్, రెవెన్యూ శాఖల ప్రిన్సిపల్ కార్యదర్శులు, అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్సరెన్సు నిర్వహించారు. ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాష్ట్రంలోని పట్టణ మరియు గ్రామీన ప్రాంతాలలో ప్రణాళికాబద్దమైన స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తుందన్నారు. ప్రజల ఆస్థులకు చట్టపరమైన హక్కులు కల్పనకు ఆమోందించబడిన లే ఆవుట్ల ద్వారా అభివృద్ధిని ప్రోత్సహిస్తుందన్నారు. ఆమోందించబడిన లేవవుట్ యజమానులకు ఇంటి నిర్మాణాలకు భవన నిర్మాణ అనుమతులు పొందేందుక, బ్యాంకు రునాలు పొందేందుకు, బ్యాంకు రుణాలు పొందేందుకు, కొనుగోలు చేయడానికి మరియు విక్రయించడానికి సహాయపడుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వెంకటేశర్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఇన్నోవేషన్ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*

ఇంటంటా ఇన్నోవేషన్ పోస్టర్‌ను శనివారం ఐడిఓసి కార్యలయంల రాష్ట్ర



పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ సీతక్క, టీబి ఐఎస్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, ట్రేడ్ యూనియన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి, ఎస్పి కిరణ్ ఖరే లతో కలిసి ఆవిష్కరించారు. ఏదేని వివరాలకు జిల్లా కో ఆర్డినేటర్ జాడి నరేందర్ 9440411878కు కాల్ చేయాలని ఆయన సూచించారు.

## మంత్రులకు వినతి పత్రాన్ని అందించిన నవాబుపేట రైతులు...

*చిట్యాల, ఆగస్టు 03, ప్రభాతవార్త*

మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన రైతులు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, సీతక్కలకు వినతి పత్రాన్ని



అందజేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవేలో తమ భూములు కోల్పోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు జీవనాధారమైన భూములు కోల్పోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు జీవనాధారమైన భూములకు ఎకరా కు రూ. కోటి పరిహారంతో పాటు కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని మంత్రులకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతులు కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి, జిల్లా సత్యనారాయణ రెడ్డి, భీముడి అమరేందర్, రామచందర్, చెక్క నరసయ్య, నేరెళ్ల సమ్మయ్య తదితరులు ఉన్నారు.

## ఎంజీఎం హైస్కూల్‌లో ఘనంగా కలర్స్ డే వేడుకలు..

*గణపురం, ఆగస్టు 03, ప్రభాతవార్త*

మండలంలోని చెల్పూర్‌లోని ఎంజీఎం హైస్కూల్‌లో కల్చర్స్ డూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని మనం ఎలా అనుభవిస్తామో రంగులు ప్రభావితం చేస్తాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాందంగి సతీషన మాట్లాడుతూ పిల్లలు వస్తువులను క్రమబద్దీకరించడానికి, నిర్వహించడానికి, వర్గీకరించడానికి సరిపోల్చడానాకి ఈ కార్యక్రమం సహాయపడుతుందని రంగులను గుర్తించడం వలన దృశ్యమాన ఆధారాలు, పదాల మధ్య జ్ఞానపరమైన సంబంధం రూపొందించడానికి తమను తాము వ్యక్తీకరించే సామర్థ్యం మెరుగుపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాళ డైరెక్టర్లు గ్యాందంగి తిరుపతి, గ్యాందంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కాటారం వార్త

**కాటారం,కాళేశ్వరం, మల్హార్‌రావు, మహాముత్తారం**

## సమగ్ర శిక్ష తెలంగాణ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచిత ఉపకరణాల గుర్తింపు శిబిరం...

*భూపాలపల్లి రూరల్, ఆగస్టు 03, ప్రభాతవార్త*

సమగ్ర శిక్ష తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ మరియు భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ ఆలింఒ బెంగుళూరు వారి ఆధ్వర్యంలో



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భవిత కేంద్ర ఆవరణలో శుక్రవారం రోజున 18 సంవత్సరాల లోపు దివ్యాంగుల పిల్లలకు ఉపకరణాల నిర్దారణ శిబిరం నిర్వహించారు. ఈ యొక్క శిబిరానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ యొక్క శిభిరంలో 39 మంది విద్యార్థులకు వీల్చీర్లు 44 మంది విద్యార్థులకు ఎమ్మెస్ ఐడి కిట్లు నిర్ధారించినట్లు అలింకో వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రాజేందర్ గారు, జిల్లా సమీకృత విద్యా సమన్వయకర్త సామల రమేష్ గారు మరియు బెంగుళూరు నుండి వచ్చిన అలింకో వైద్యులు సునీత వారి బృందం మండల ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్లు దివ్యాంగుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

*పాలకుర్తి, ఆగస్టు 3 ప్రభాతవార్త :*

దేవరుప్పుల మండలం నీర్మాల గ్రామంలో నూతన బ్రిడ్జి నిర్మాణ పనులను, కామారెడ్డి గూడెం గ్రామంలో కాటమయ్య గుడి ప్రహరీగోడ నిర్మాణం పనులను సీతారాంపురం గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణ పనులను, అలాగే దేవరుప్పుల గ్రామంలో విజయడైరీ భవన నిర్మాణం పనులను పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి శనివారం ప్రారంభించారు. అనంతరం దేవరుప్పుల మండల వ్యాప్తంగా ఉన్న 62మంది లబ్ధిదారులకు రూ.17.34లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీచేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, బీసీ, ఎస్సీ,ఎస్టీ సెల్ అధ్యక్షులు కాడబోయిన గణేష్, ఇనుముల నాగరాజు, భూక్య సజ్జన్, సీనియర్‌నాయకులు కాసారపు ధర్మారెడ్డి, ఉప్పుల సురేష్‌బాబు, బోనగిరి యాకస్వామి, తోటకూరి పాండు, కృష్ణ, ఒడపల్లి రవీందర్, రెడ్డిరాజుల రమేష్, దావెర అనిల్‌కుమార్, ఆయా గ్రామాల అధ్యక్షులు ఒడపల్లి పుల్లయ్య, ఉప్పుల ఉప్పలయ్య, వరికెల రతన్, నాయకులు మహ్మద్ జాకీర్‌హుస్సేన్, డి.పరశరాములు, ఎం.రమేష్, వెంకన్న, రాంచం ద్రునాయక్, యూత్, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జాతీయ అవయవదాన దినోత్సవ బ్యానర్ ఆవిష్కరించిన జాయింట్ కలెక్టర్

ప్రభాతవార్త- సుబేదారి:

ఆగస్టు 3వ తేది జాతీయ అవయవ దాన దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ అవయవ దాన దినోత్సవ కార్యక్రమం నిర్వహించి ప్రాముఖ్యత గుర్చి వివరిస్తూ భారతదేశంలో మొదటగా గుండె మార్పిడి చికిత్స 1994 ఆగస్టు 3న జరిగింది. ఈ రోజు నుండి భారత దేశంలో జాతీయ అవయవదాన దినోత్సవం జరుపుతూవస్తున్నారు.




**-అవయవ దానం ప్రాణదానం...**

జీవన్ మృతుడు ఆయన సందర్భంలో అవయవ దానం చేస్తుంటారు. దేశంలో అనేక వేల మంది అవయవలేమితో జీవిస్తున్నారు. యభాగ్యులను రక్షించడానికి అవయవ దానం ఎంతో అవసరం అవయవ దానం దైవ కార్యము. ఒకు అవయవ దాత 8మందికి ప్రాణం పోత్తాడన్నారు. కాబట్టి అవయవదానంపై అవగామన కలిగి ఉండాలన్నారు. మరణ అనంతరం నేత్ర శరీర అవయవ దానం చేసి మానవమనుగడకు తోడ్పడుదామని జాయింట్ కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మల్లారెడ్డి, శంకర్రావు, యాదవ్, ప్రధాన కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్, సామాజికవేత్త ఉపేందర్‌రెడ్డి, రాజేంద్రప్రాద్, కేదారి శ్రీలతరెడ్డి, మునిగాల పద్మ, నరసింహరాములు, మల్లిపెద్ది కృష్ణశాస్త్రి పాల్గొన్నారు.




# అమరజీవుల త్యాగం ప్రజా పోరాటాలకు ఉతం

## -కందికొండ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

ప్రభాతవార్త- బాలసముద్రం:




ప్రజా ఉద్యమాల్లో పనిచేసే అమర జీవుల త్యాగం ఎంతో స్ఫూర్తిదాయకమని కందికొండ కుమారస్వామి మరణం కష్టజీవుల పోరాటాలకు తీరని లోటని ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ అన్నారు. అమరజీవి కందికొండ కుమారస్వామి సంతాప సభ పార్టీ డివిజన్ కార్యదర్శి మంద రవి అధ్యక్షతన స్థానిక గీసుగొండ మండల కేంద్రంలో జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మద్దికాయల అశోక్‌ఓంకార్ మాట్లాడుతూ కూడు, గూడు, నీడ కనీస అవసరాల కోసం సంపద అందరికి సమానంగా దక్కాలని కష్టజీవుల రాజ్యం రావాలని నీతి నిజాయితీ పట్టుదలతో పోరాడేది కేవలం ఎర్రజెండా పట్టుకున్న కార్యకర్తలు మాత్రమేనని అందుకు అందుకు ప్రత్యక్ష నిదర్శనమే కందికొండ కుమారస్వామి అన్నారు. ఆయన ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పొలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్‌రెడ్డి, ఏఐఎఫ్‌డిఎస్ జాతీయ నాయకులు రాజ్‌పాశ్వాన్, కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, హనుమకొండ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, ఎన్‌రెడ్డి హంసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం- పచ్చదనంపై సమావేశం

పర్వతగిరి, ఆగస్టు 3, ప్రభాతవార్త

మండల ప్రజా పరిషత్ మందిరంలో స్వచ్ఛదనం- పచ్చదనంపై ఎంపిడివో మాలోతు శంకర్ ఆధ్వర్యంలో కార్యదర్శులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్స్, వీవోఏలు, ఎలక్ట్రిసిటీ లైన్మెన్, లైవ్ స్టాక్ అసిస్టెంట్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు ఇతర శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పది సమస్యలను గుర్తించి రోజు వారిగా తీసుకోవాలిసిన చేయవలసిన పనుల గురించి వివరించారు. గ్రామంలో పది సమస్యలు ప్రయారిటీగా తీసుకొని రోజువారిగా చేయుటకు ఆదేశించారు. ఎంపివో మాట్లాడుతూ స్వచ్ఛదనం- పచ్చదనంలో భాగంగా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెడుతూ వీధి కుక్కల సర్వే చేయాలని తెలిపారు. ఏపీవో మాట్లాడుతూ వనమహోత్సవాన్ని నిర్వహించి ఈ సంవత్సరం టార్గెట్ మొక్కలను పూర్తి చేయాలని తెలిపారు. ఎంఎన్‌వో మాట్లాడుతూ స్వచ్ఛదనం- పచ్చదనంలో భాగంగా స్కూల్ పిల్లలచే గ్రామంలో అవగాహన కల్పించుటకు ర్యాలీలు, వ్యాసరచనలు పోటీలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేత

శాయంపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త



శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో జడ్పిహెచ్ఎస్ 2003-2004లో పదవ తరగతి చదువుకున్న చిన్ననాటి మిత్రుడు పల్లెబోయిన కర్ణాకర్ తండ్రి పల్లెబోయిన సాయిలు ఇటీవల మృతిచెందాడు విషయం తెలుసుకున్న తోటి మిత్రులు మానవత దృక్పథంతో మిత్రుతందరు కలిసి 20వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో వేణు, శ్రీనివాస్, సుమన్, శివాజీ, ప్రవీణ్, పరిపూర్ణచారి, ప్రశాంత్, తిరుపతి, మహేందర్, మిత్రులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

ౖమండలంలోని వివిధ గ్రామాలలో పర్యటించి ఇటీవ మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసిన మంత్రి రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబాలను పరామర్శించి తన వ్యక్తిగత ప్రగడాన్ని సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మృతుల కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చి ఎల్లవేళలా వారికి భరోసా కల్పిస్తానని ఈ సందర్భంగా వారు అన్నారు. మృతి చెందిన వారిలో మండల కేంద్రంలో ఉన్న మాజీ సర్పంచ్ గోడిషాల యాదగిరి తల్లి ఐలమ్మ, దండేపల్లి కేశపూర్, కోతుల నడుమ గోపాల్పూర్‌లో పండితులు శ్యాంసుందర్ తల్లి, శ్రీనివాసరావు తల్లి గుండమ్మ పోల్నాని లింగారావు(సబ్బిడీ) స్వామిరావు తండ్రి రాజేశ్వరరావు ఇటీవల మృతి చెందిన కుటుంబాలను మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ నాయకులు పరామర్శించి వ్యక్తిగత సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, మాజీ అధ్యక్షుడు సంతాజి గోలి రాజేశ్వరరావు, కోదాటి ప్రభాకర్ రావు, అశోక్ రెడ్డి, తంగెళ్లపల్లి రమేష్, గొర్రె మహేందర్, డాక్టర్ రమేష్ బాబు, శనిగర వెంకటేష్, ఇంగే శ్రీకాంత్, అంబాల మండల కిసాన్ అధ్యక్షులు పెండ్యాల తిరుపతి, శ్రీకాంత్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దళిత సంఘాల బహుజన నాయకుల సంబరాలు

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



ఎల్కతుర్తి మండల కేంద్రంలోని దళిత సంఘాలు బహుజన సంఘాల ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. ఏబీసీడీ వర్గీకరణపై గత 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో ఏబీసీడీల వర్గీకరించినందుకు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డికి మంత్రులకు ఎమ్మెల్యేలకు ఎంపీలకు ధన్యవాదాలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీలకు ప్రత్యేక బడ్జెట్ 321 కోట్లు కేటాయించడం అభినందనీయమని దీన్ని హర్షం వ్యక్తం చేస్తున్నమని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు సంతోషిదాయకంగా తెలపడం హర్షించదగ్గ విషయమని ఈ సందర్భంగా నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎల్పూరి రత్నాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ బొల్లెపోవు రమేష్ బాబు, మండల మైనార్టీ సెల్ కన్వీనర్ ఎండి.అక్తర్ అలీ, కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు తంగల్ల పల్లి రమేష్, గొర్రె మహేందర్, అంబేద్కర్ సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాల్, రిటైర్డ్ పారా మిలిటరీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కడారి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండలంలోని గోపాల్పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోదాటి ప్రభాకర్ రావు ఇటీవల మరణించిన శ్రీరాంమోజు రంగమ్మ కుటుంబానికి 60 కేజీల బియ్యంతో పాటు రూ.1116 ఆర్థిక సహాయం అందించినట్లు వారు తెలిపారు. భగదవంతుడు ఎల్లవేళలా సుఖధశాంతులతో కుటుంబ సభ్యులు క్షేమంగా ఉండాలని ఈ సందర్భంగా వవారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోదాటి ప్రభాకర్‌రావుతో పాటు గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్ల తిరుపతి, మండల కిసాన్ నాయకులు పెండ్యాల తిరుపతి, మధుకర్, రత్నాకర్ రావు, శ్రీపతి మధుకర్, కంచర్ల సుభాష్, గడ్డం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

## -ఎంపిడివో ఫణిచంద్ర

శాయంపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త

శాయంపేట మండలంలోని పత్తి గ్రామాన్ని పచ్చదనం పరిశుభ్రంగా ఉంచాలని ఎంపిడివో ఫణి చంద్ర పంచాయతీ కార్యదర్శులకు వివిధ శాఖల అధికారులకు, ఆశా కార్యకర్తలకు వీవోలకు సూచించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 5వ తేది నుంచి 9వ తేది వరకు గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం ఉందని కనుక ప్రతి ఒక్కరు గ్రామాల్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపివో రంజిత్, మండల వైద్యాధికారి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదాల నివారణకు కృషి

## – నేరాల అదుపులో సీసీటీవీల పాత్ర కీలకమన్న జిల్లా ఎస్పీ డా॥ శబరీష్ ఐపిఎస్





*ములుగు క్రైమ్, ఆగస్టు 03, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా॥ శబరీష్ ఐపిఎస్ జిల్లా పోలీస్ అధికారులతో అర్ధవార్షిక నేర సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎస్పీ ముఖ్యంగా పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకొని వాటని వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. గత నేర సమీక్ష సమావేశానికి ప్రస్తుత నేర సమీక్ష సమావేశానికి కేసుల పరిష్కార శాతం పెరిగినప్పటికి మరింత వేగవంతంగా కేసులను పూర్తి చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని తెలియజేశారు. దొంగతనాల కేసులలో కేసులు సరైన పద్ధతిలో నమోదు చేసి సాధ్యమైనంత త్వరగా చేదించి బాధిత వ్యక్తులకు అందజేయాలని ఇందుకోసం ప్రధాన కూడలలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు చేసుకోవాలని సీసీటీవి కెమెరాల పాత్ర చాలా కీలకమని ఈ సాధారణ నేరాలతో పాటు డ్రగ్స్ మావోయిస్టు సమాచారానికి సంబంధించికూడా ఉపయోగపడతాయని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాల గురించి చర్చించిన ఎస్పీ ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్న హాట్స్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని హెచ్చరిక బోర్డు, రేడియం స్టిక్కర్స్ రాంబుల్ స్ట్రిప్స్ కోన్స్ వంటి వాటిని అమర్చాలని రోడ్డు ప్రమాదాలను ఎట్టి పరిస్థితిలో తగ్గించాలని గట్టిగా హెచ్చరించారు. ములుగు పట్టణంలో పలు రోడుడ ప్రమాదాలకు కారణమవుతున్న యూటర్న్లను మార్చాలని ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని త్వరలోనే నూతన యూటర్న్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కనెక్టింగ్ రోడ్స్ వద్ద ప్రమాదాలు జరగకుండా భారీ గేట్స్ ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులు తమ పరిధిలో గల ప్రతి ఒక్క రోడ్డులో ప్రయాణించి రోడ్ యొక్క స్థితిగతుల మీద నివేదిక సమర్పించాలని కోరారు. రైతులను మోసం చేసి దళారీలను ఎట్టిపరిస్థితిలో వదిలేది లేదని ప్రతి ఒక్క పోలీస్ అధికారి రైతులకు అండగా నిలబడాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఓఎస్డి ములుగు గితే మహేష్ బాబా సాహెబ్ ఐపిఎస్ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ ఐపిఓఎస్ అధనపు ఎస్పీ సదానందం, డిఎస్పీ ములుగు రవీందర్, డిఎస్పిడిసిఆర్బి రాములు, సీఐ ములుగు శంకర్, సిఐ ఏటూఉనాగారం శ్రీనివాస్, సిఐ వెంకటాపురం కుమార్, ఎస్సై ములుగు వెంకటేశ్వర్లు, ఎస్సై వెంకటాపూర్ సతీష్, ఎస్సై పస్రా కమలాకర్, ఎస్ఐ తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఐ ఏటూరు నాగారం తాజుద్దీన్, ఎస్ఐ కన్నాయిగూడెం వెంకటేష్, ఎస్ఐ పేరూరు కృష్ణప్రసాద్, ఎస్ఐ వాజీడు హరీష్, ఎస్ఐ మంగపేట టి.వి. ఆర్. సూరి, ఎస్ఐ వెంకటాపురం తిరుపతి, డిసిఆర్బి ఎస్ఐ షేక్ మస్తాన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహ్మద్ గౌస్పల్లెలో అశోక్ సంస్మరణ సభ

## మావోయిస్టులను రాష్ట్రంలో కాంగ్రేస్
## కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అణచివేస్తుంది
## అమరుల బంధు మిత్రుల సంఘం రాష్ట్ర నాయకులు



**ములుగు, ఆగస్టు 3, ప్రభాతవార్త :** భద్రాద్రి జిల్లా దామెర తోగు వద్ద జూలై 25, 2024 న ఉదయం పోలీస్ కాల్పుల్లో మరణించిన మావోయిస్టు నాగారం, గుండాల ఏరియా కార్యదర్శి నల్లమారి అశోక్ అలియాస్ విజేందర్ మరణించారు. నల్లమారి అశోక్ అలియాస్ విజేందర్ సంస్మరణ సభ ములుగు మండలం మహ్మద్ గౌస్ పల్లె గ్రామంలో అమరుల బంధు మిత్రుల సంఘం ఆధ్వర్యంలో శనివారం సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా అశోక్ అన్న, కుమార స్వామి, మరియు బంధు మిత్రులు, గ్రామస్థులు, పౌరహక్కుల సంఘం, విరసం, రైతు సంఘం మరియు ఇతర ప్రజా సంఘాల నాయకుల మధ్య సంస్మరణ సభ జరుపుకున్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఉద్యమాలపై నిర్బంధాలు, అణచివేతలు ఉండవని అన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజా ఉద్యమాలు, మావోయిస్టులపై తీవ్ర నిర్బంధం ప్రయోగిస్తున్నదని అన్నారు. నల్లమాని అశోక్ ను బూటకపు ఎన్కౌంటర్లో హత్య చేశారని వారు ఆరోపించారు. గత 7 నెలలుగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చత్తీస్ ఘడ్లో సహజ వనరులను కొల్లగొట్టడానికి ఆపరేషన్ కగార్ పెట్టి సరిహద్దులో ఉండాల్సిన పారా మిలిటరీ బలగాలు, రాష్ట్ర పోలీసులతో కలిసి ఆదివాసీలకు అండగా ఉంటున్న మావోయిస్టు ఉద్యమకారులను అత్యంత దారుణంగా చంపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతక్క, బాలసాని రాజయ్య, ముదిమడుగుల మల్లయ్య, మాదన కుమార స్వామి, నారగాని వినోద్, ఎన్. సత్యనారాయణ, బండి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో పేదవాడి గొంతుక మంత్రి సీతక్క

## ధరణి సమస్యలపై అసెంబ్లీలో
## గళం విప్పిన మంత్రి డా. సీతక్క
## ధరణి స్థానంలో భూమాత పోర్టల్
## ఏర్పాటు చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి
## రైతుల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం
## కాంగ్రేస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కత్తెరపల్లి భాస్కర్

**ములుగు, ఆగస్టు 3, ప్రభాతవార్త :** ములుగు జిల్లా రైతుల ధరణి సమస్యలపై అసెంబ్లీ లో గళం విప్పి పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పేదవాడి గొంతుకైందని కాంగ్రేస్ పార్టీ ములుగు జిల్లా అధికార ప్రతినిధి కత్తెరపల్లి భాస్కర్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన శనివారం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ధరణి పోర్టల్ పేరు చెప్పి రైతులను, ప్రజలను దగా చేసిన బిఆర్ఎస్ పార్టీ అని ఇన్నేళ్ల రైతుల కష్టాలపై మంత్రి సీతక్క మాట్లాడం ప్రతి విషమని నిజమని ఆయన తెలిపారు. ఏదైనా కొత్త విధానాన్ని అమలు చేసే ముందు పైలట్ ప్రాజెక్టుగా ఏదో ఒక జిల్లాలో మొదలు పెడతారని, ఏదైనా సమస్య లు ఉంటే వాటిని పరిష్కరించుకొని పూర్తిస్థాయిలో అవగాహన వచ్చిన తర్వాతనే రాష్ట్ర మంతటా విస్తరింప చేస్తారని అలాంటిది ధరణి విషయంలో రాష్ట్ర మంతా ఏకకాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిందని ఆయన విమర్శించారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ధరణి స్థానంలో భూమాత పోర్టల్ ను తీసుకు వచ్చి రైతుల సమస్యలు పరిష్కరిస్తారని భాస్కర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు జన్ను రవి, కంబాల రవి, బోడ రఘు, నద్దునూరి రమేష్, చంద్ర నారాయణ, ధరావత్ సారయ్య, ధరావత్ భద్రు, బి. వీరన్న, కె. రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థికి ఘన సన్మానం

### ఎస్ఎఫ్ఐ క్రమశిక్షణే ఈ స్థాయి కారణం
### ప్రభుత్వ ఉపాధ్యాయుడు పుల్లేరావు సునీల్



**ములుగు, ఆగస్టు 3, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి నాయకుడు పుల్లేరావు సునీల్ ఎస్ఎఫ్ఐ, ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ విద్యార్థి దశలో ఎస్ఎఫ్ఐ నాయకుడిగా విద్యార్థుల సమస్యలపై పోరాటం చేసి ఉపాధ్యాయునిగా కొలువు సాధించడం అభినందీనయమని అన్నారు. పుల్లే సునీల్ రావు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ నేర్పిన క్రమశిక్షణతోనే ఉన్నత చదువులు చదివి, ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా స్థిరపడ్డానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గఫూర్ పాషా, గిరిజన సంఘం నాయకులు కొర్ర రాజు, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం ప్రవీణ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్, బుర్ర శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి, ఎస్ఎఫ్ఐ నాయకులు వంకాయల రంజిత్, మను తదితరులు పాల్గొన్నారు.

## అక్షిత కుటుంబానికి బాదం ప్రవీణ్ పరామర్శ



**ములుగు, ఆగస్టు 3, ప్రభాతవార్త :** ములుగు మండలం జాకారం గ్రామానికి చెందిన మంచోజు అక్షిత శనివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రేస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు బాదం ప్రవీణ్ గ్రామానికి చేరుకొని మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అక్షిత కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అక్షిత మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాదం ప్రవీణ్ మాట్లాడుతూ అక్షిత మృతి బాధాకరమని, ఆమె కుటుంబానికి తాను అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాదం ప్రవీణ్ తో పాటు జాకారం కాంగ్రేస్ గ్రామ కమిటీ అధ్యక్షులు లాల్ పాషా, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ముర్రు పాలు బిడ్డకు శ్రేయష్కరం

### లక్ష్మీదేవిపేట ఏఎన్ఎం స్వర్ణలత



**వెంకటాపూర్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** ముర్రు పాలు పుట్టిన బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని లక్ష్మీదేవిపేట ఏఎన్ఎం స్వర్ణలత అన్నారు. తల్లిపాల వారోత్స వాలను పురస్కరించుకొని లక్ష్మీదేవిపేట గ్రామంలో గర్భిణీలకు, బాలింతలకు శనివారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రు పాలు పట్టించడం మరువవద్దని సూచించారు. ముర్రు పాలు తాగిన బిడ్డకు రోగ నిరోధక శక్తి అధికంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపేట గ్రామం నందు వీర్ల తండలో లక్ష్మీదేవిపేట జీపీ సెంటర్ల మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు కొండ మాధవి, ఏ. రజని, ఎం. సంధ్య, గీత, డి. సబిత, ఆశా వర్కర్లు ఎస్. సభిత, బి. కవిత తల్లులు పాల్గొన్నారు.

# కౌలు పేరుతో భూమి అక్రమంగా స్వాధీనం

## ధళితుల భూములను కాజేసిన నాయకులు

మంగపేట ఆగస్టు3, ప్రభాతవార్త



మంగపేట మండలంలోని కమలాపురం గ్రామంలో ఉన్న ధళితుల భూములను గ్రామ పెద్దలు, పారిశ్రామిక వేత్త కొందరు కలిసి వారితో వెట్టి చాకిరి చేయించుకుని లంక భూమి సర్వే నెంబర్ 23లో 3.19ఎకరాల భూమి ఉంది దీనిని తిరిగి ధళితులకు అప్పగించాలని గాజర్ల మాదిగ శుక్రవారం డిప్యూటీ తహశీల్దార్ మల్లేశ్వర్‌రావుకు వినతి పత్రాన్ని అందించారు. గతంలో ధళితులు సాగు చేసుకుంటున్న భూమిని కొందరు గ్రామ పెద్దలు, వ్యాపార వేత్త అయిన మాజీ ఎంపీ గరికపాటి మోహన్‌రావు ధళితులు సాగు చేసుకుంటున్న భూములను కౌలు పేరుతో తెల్ల కాగితాలపై అమాయక ధళితుల వద్ద నుండి సంతకాలు తీసుకుని భూమి యజమానుల పిల్లలకు బిల్ట్ ఫ్యాక్టరీలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి కమలాపురం గ్రామ పెద్దలు, వ్యాపారవేత్త ఇరువురు కలిసి ధళితులను మోసం చేశారని గాజర్ల రాజు మాదిగ ఆరోపించారు. నిరుపేద ధళితుల కుటుంబాలకు ములుగు జిల్లా కలెక్టర్ స్పందించి భూములను ఇప్పించి సహాయం చేయగలరని రాజు మాదిగ కోరారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పేదవర్గాలకు వరం

రఘునాథపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త :



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పేదవర్గాలకు వరంలాంటిదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని వివిధ కారణాలతో ఆస్పత్రిలో వైద్యం చేయించుకుని సీఎంఆర్ఎఫ్ చెక్కుల కోసం దరఖాస్తు చేసుకున్న 48మందికి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్పోరేట్‌స్థాయి ఆస్పత్రుల్లో పేదలు వైద్యం చేయించుకునే స్తోమత ఉండదని గ్రహించి సీఎం రేవంత్‌రెడ్డి సీఎంఆర్ఎఫ్ నిధులను పేదలకు అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పింకేష్‌కుమార్, ఆర్డీవో కొమురయ్య, డీఆర్‌డీవో మొగులప్ప, డీఎల్‌పీఓ పార్థసారథి, డీఎఫ్ఓ కొండల్‌రెడ్డి, తహసీల్దార్ యుగంధర్, ఇన్‌చార్జి ఎంపీడీవో వెంకటేశ్వర్లు, నోడల్‌ఆఫీసర్ రఘునందన్‌రెడ్డి, ఏపీఎం సారయ్య, మాజీ జడ్పీటీసీలు మారజోడు రాంబాబు, బొల్లం అజయ్, లింగాల జయచంద్రారెడ్డి, మాజీఎంపీపీ మేకల వరలక్ష్మీ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బీజేపీ జెండా ఎగురవేయాలి

రఘునాథపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త :



స్థానిక సంస్థల్లో బీజేపీ ఎండా ఎగురవేయాలని పార్టీ జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ అన్నారు. బీజేపీ మండల కార్యవర్గ సమావేశం శనివారం స్థానిక ఎస్ఆర్ గార్డెన్‌లో బీజేపీ మండల అధ్యక్షులు పుప్పాల వేణుకుమార్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ హాజరై మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీజేపీని ఎనిమిది సీట్లలో గెలిపించి మరో ఎనిమిది సీట్లలోరెండో స్థానంలో నిలబెట్టి భవిష్యత్ బీజేపీది అని నిరూపించారన్నారు. కాంగ్రెస్ ఆరునెలల పాలనలోనే తెలంగాణ ప్రజలు విసుగుచెందారని, వచ్చేసార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించడానికి బూత్ అధ్యక్షులు కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమలో రాష్ట్ర కౌన్సిల్‌సభ్యులు కావటి ముత్యాలు, జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్‌యాదవ్, జిల్లా కార్యదర్శి వల్లాల ఉపేందర్, అధికార ప్రతినిధి మంద వెంకటేశం, మండల అధ్యక్షులు వల్లాల వెంకటేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నర్సింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దైతల రంజిత్, వల్లపు తిరుమల్ ప్రసాద్, యువమోర్చ మండల అధ్యక్షులు బోళ్లరాజ్‌కుమార్, జిల్లా కార్యదర్శి అఖిల, మహేష్, చెవ్వరాజు, నరేందర్, భిక్షపతి, వీరోజి, చందర్‌నాయక్ పాల్గొన్నారు.

# షూటింగ్ బాల్ మండల ప్రధానకార్యదర్శిగా గోనెల అజయ్

చిల్పూరు, ఆగస్టు 3 ప్రభాతవార్త :

ఘన్‌పూర్ మండలంలోని సాయి వైష్ణవి ఒకేషనల్ కళాశాలలో జరిగిన జనగామ జిల్లా షూటింగ్ బాల్ జనరల్ బాడీ మీటింగ్‌లో జిల్లా చైర్మన్ ఇనుగాల యుగంధర్‌రెడ్డి, అధ్యక్షులు మంద రమేష్, ఉపాధ్యక్షులు పురమని రజాక్, బొజ్జపల్లి సుభాష్, భూక్యసుధాకర్, ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్ ఆధ్వర్యంలో మండల కమిటీలను ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా చిల్పూరు నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా ఊరడి సతీష్, అధ్యక్షులుగా పోలపెల్లి రంజిత్, ఉపాధ్యక్షులుగా అన్నెపు కుమార్, ప్రధానకార్యదర్శిగా గోనెల అజయ్, కార్యదర్శిగా బోగి రమేష్, ఉద్దెమారి హరీష్, బండారి రాజేష్ లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కనకం రణదీప్, కదకొల్ల ఉదయ్‌కిరణ్; ఉద్దెమారి రాజు, కొట్టె శ్రీధర్ పాల్గొన్నారు.

# శిలాపలకం కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నర్సంపేట,ఆగస్టు 3, ప్రభాతవార్త



పట్టణంలోని 11వ వార్డు జీఆర్‌గార్డెన్‌కు ఎదురుగా మూలపై ఉన్న శిలాపలకాన్ని కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆ వార్డు కౌన్సిలర్ గంప సునిత-రఘునాథ్‌లు కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రహరిగోడ నిర్మించడం కోసం ప్రభుత్వం నిర్మించిన శిలాపలకాన్ని కూల్చివేయడం సరికాదని మున్సిపల్ కమీషనర్ పరిశీలించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఆమెతో పాటు వార్డు సభ్యులు గంప రాజేశ్వర్‌రావుగౌడ్, మండల సత్యనారాయణ, సంగెం శ్రీధర్‌లు ఉన్నారు.




ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం


# జనగామ జిల్లా ఓబీసీ మోర్చ నూతన కమిటీ

జనగామ టౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త :



ఓబీసీ మోర్చా నూతన కమిటీ కార్యక్రమంలో భాగంగా బీజేపీ పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం నూతనంగా ఎన్నికైన సభ్యులకు జిల్లా ఓబీసీ మోర్చ అధ్యక్షులు బాల్నె శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో నియామక పత్రాలను జిల్లా అధ్యక్షులు అందచేశారు. ఈసందర్భంగా ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడుగా బచ్చన్నపేట మండలం కట్కూరు గ్రామానికి చెందిన ఏనుగుల రామన్నను రెండవసారి నియమించగా, జిల్లా కార్యవర్గ సభ్యునిగా బచ్చన్నపేట మండలం ఇటుకాలపల్లి గ్రామానికి చెందిన చేవెళ్ల శ్రీకాంత్‌ను నియమించారు. ఈసందర్భంగా వారికి నియామక పత్రాలను అందచేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్‌యాదవ్, ఓబీసీ మోర్చ జిల్లా మాజీ అధ్యక్షులు నారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.చ

# కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా

పాలకుర్తి, ఆగస్టు 3 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలో పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కమ్మగాని నాగయ్యగౌడ్ గత కొద్దిరోజుల నుంచి అనారోగ్యానికి గురికాగా స్వగృహంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పరామర్శించి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మండల కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**నెక్కొండ, ఆగస్టు 3, ప్రభాతవార్త** నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామానికి చెందిన పసునూరి సంజీవ సతీమణి కీ.శే.పసునూరి శ్రీలత మరణించగా వారి మృతదేహానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డిలు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్ రావు, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్ల శ్రీపాల్ సాయికృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి శివకుమార్, ఓబీసీ మండల అధ్యక్షులు మాదాటి శ్రీనివాస్, నల్లబెల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి, వరంగల్ జిల్లా ఎన్ఎస్‌యుఐ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్సును పునరుద్దరించాలని వినతి

బచ్చన్నపేట, ఆగస్టు3 ప్రభాతవార్త :

గత నాలుగేళ్లుగా రాకపోకలు బందైన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ నుంచి బచ్చన్నపేటకు వచ్చే బస్సును తిరిగి పునరుద్దరించాలని బచ్చన్నపేట మండల కాంగ్రెస్‌పార్టీ యువనాయకులు పోచంపల్లి నాగరాజు, అఖిల్, పొన్నం శ్రీకాంత్ కలిసి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్‌డిపో మేనేజర్‌కు శనివారం వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నాలుగేళ్లుగా మన్సాన్‌పల్లి, లింగంపల్లి, పడమటికేశ్వాపూర్, కొన్నె గ్రామాల నుంచి చదువుకొరకు బచ్చన్నపేట, జనగామ ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులు అలాగే ప్రయాణీకులకు బస్సులు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, అలాగే మన్సాన్‌పల్లి నుంచి గజ్వేల్‌కు వెళ్లే కళాశాల విద్యార్థులు కూడా చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, డిపో మేనేజర్ వెంటనే స్పందించి బస్సులు నడిపేలా చూడాలని వారు అన్నారు.



# మేడారం జాతరపై నిర్లక్ష్యం ఎందుకో..?

**మేడారం, ఆగస్టు 04, ప్రభాతవార్తం**

మేడారం వచ్చే భక్తుల సౌకర్యాల కల్పనపై అధికారులకు నిర్లక్ష్యం ఎందుకోనని ఆరోపణలు వస్తున్నాయి. అంతే కాకుండా అధికారులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహిస్తున్నారు. రోజు రోజుకు భక్తుల రద్దీ పెరుగుతుండగా, అధికారులు ఏ మాత్రం పట్టింపు లేనట్లుగా వ్యవహారించడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. అంతే కాకుండా గత వారమే ఏర్పాట్లపై నిర్లక్ష్యం చేస్తే బాగోదని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ హెచ్చరించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు తగినట్లుగా ఏర్పాట్లు లేక పోవడంపై ఎండోమెంట్ ఈఓ నిర్లక్ష్యంగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఆదివార మేడారం వస్తానని అప్పటి వరకైనా ఏర్పాట్లు చేసి ఉండాలని అదేశించారు. అయిన్పటికీ స్పందన లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటి వరకు మిగతాశాఖల అధికారులు మేడారం వైపు కన్నెత్తి చూడక పోవడం విడ్డూరంగా ఉంది. ఇదిలా ఉండగా, పాలకమండలి కమిటీ ఏర్పాట్లు చేయకపోవడం పై దేవాదయశాఖ కమిటీ వ్యవహారం ఏం బాగోలేదని విమర్శలు వస్తున్నాయి. జాతర ఆరు నెలల ముందుగానే పాలక మండలి కమిటీ ఏర్పాటుపై ప్రతి పాదనలు సిద్ధం చేసి కమిషనర్ దృష్టికి పంపాల్సి వుంది. ప్రతి పాదనల వైపు శ్రద్ద పెట్టకపోవడం ఏమీ బాగోలేదని భక్తులు ఆరోపిస్తున్నారు. అంతే కాకుండా మేడారం జాతరపై కొర్నిబెల్లి బుచ్చయ్య ఒప్పందం ప్రకారం ఎండోమెంట్ అధికారులు ముందుకు పోవడం లేదని బుచ్చయ్య వంశస్థుల్లో వారసులైన కొర్నిబెల్లి రాఘవరావు ఆరోపించారు. పాలకమండలి కమిటీని బుచ్చయ్య వారసత్వానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పట్టింపు లేనట్లు
వ్యవహరిస్తున్న అధికారులు

అసౌకర్యాలతో అవస్థలు
పడుతున్న భక్తులు

గత వారమే ఏర్పాట్లపై నిర్లక్ష్యం వద్దని
హెచ్చరించిన కలెక్టర్

ఇప్పటి వరకు మేడారం వైపు కన్నెత్తి
చూడని అధికారులు

పాలకమండలి ఏర్పాటులో
ఎండోమెంట్ అధికారుల నిర్లక్ష్యం

నేడు మేడారంలో వచ్చేజాతర
ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష





# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి...

## మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు, సీతక్క



**ప్రభాతవార్త ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి**

ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర రెవిన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో 3 కోట్ల 60 లక్షల రూపాయలతో నిర్మించిన ఔషదాలు భద్రపరచు గోదాం, 27 లక్షలతో నిర్మించిన వైద్యాధికారుల క్యాంటిన్‌ను పార్లమెంట్ సభ్యులు డా. కడియం కావ్య, శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు తో కలిసి ప్రారంభించారు. ఈ సమావేశంలో టిజిఐఎస్ఎస్ చైర్మన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి, ట్రేడ్ యూనియన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పి కిరణ్ ఖరే, పర్యవేక్షకులు డాక్టర్ నవీన్ పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలి...

## రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి**

ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందని రాష్ట్ర రెవెన్యూ సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖమంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా



మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రంలో మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలు, అందరి సహకారంతో రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని తెలిపారు. ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టరన కడియం కావ్య, భూపాలపల్లి, శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు, టిజిఐఎస్ చైర్మన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి, ట్రేడ్ యూనియన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో మరిన్ని అభివృద్ధి పనులకు ఏర్పాట్లు : ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**రాయపర్తి ఆగస్టు 3 ప్రభాతవార్త :**

రాయపర్తి మండలంలో కాంగ్రెస్‌పార్టీ హయంలోనే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి తెలిపారు. శనివారం రాయపర్తి మండలకేంద్రంలో ఎస్‌డీఎఫ్ నిధుల కింద రూ.5లక్షలు మంజూరు కాగా, మండలకేంద్రంలో విశ్వబ్రాహ్మణ వీధి సీసీరోడ్డు పనులకు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా సీసీరోడ్డుతోపాటు సైడ్ డ్రైనేజీ కూడా ఉంటుందని పంచాయతీ రాజ్ ఏఈ శ్రీప్రియ తెలియచేశారు. అనంతరం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్‌పార్టీ హయంలోనే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలియచేశారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, పట్టణ అధ్యఓఉలు మచ్చ రమేష్, ఉపాధ్యక్షులు చేగొండ సాయికుమార్, ప్రధాన కార్యదర్శి సోడెపు శ్రీనివాస్, పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ కృష్ణమాచార్యులు, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, మండల యూత్ అధ్యక్షులు మహమ్మద్, అఫ్రోజ్, సీనియర్ నాయకులు మచ్చ నిలయ, భిక్షపతి, ఉస్మాన్, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, సాయిలు, వనజరాణి, ప్రవీణ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిషేధంపై కలిసి కట్టుగా పోరాడుదాం

## గోడపత్రిక ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ డా॥ శబరీష్, ఐపిఎస్




**ములుగు క్రైమ్, ఆగస్టు 03, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా ఎస్‌పి డా॥ శబరీష్, ఐపిఎస్ తన కార్యాలయంలో డ్రగ్స్‌కి వ్యతిరేకంగా గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... డ్రగ్స్ దేశ భవిష్యత్తుకే విపత్తుని కలిగిస్తుందని కొందరు స్వార్ధపరులు డబ్బు మీద ఉన్న అత్యాశతో పాఠశాలలు, కళాశాలలో గల యువతని తపుపదోవ పట్టించి వారికి గంజాయివంటి డ్రగ్స్‌ని అలవాటు చేస్తున్నారని తెలియక యువత తప్పుదోవ పడి వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తల్లిదండ్రులందరూ ఇది గమనించాలని వారి పిల్లలను క్రమశిక్షణలో పెంచాలని వారిపై నిరంతరం నిఘా ఉంచాలని వారిని ఎవరైనా తప్పుదోవ పట్టిస్తున్నట్టుగా అనిపిస్తే నిర్భయంగా పోలీసు వారికి సమాచారం అందించాలని మేము తల్లిదండ్రులకు బాధిత వ్యక్తులకు అండగా ఉంటామని తెలియచేసారు. తల్లిదండ్రులు వారి చుట్టుప్రక్కల పరిసరాలలో ఎవరైనా డ్రగ్స్ వాడుతున్నట్టు అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి యొక్క వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని అంతేకాకుండా వారికి రివార్డ్ అందిస్తామని తెలియజేశారు. డ్రగ్స్‌ని అడ్డుకట్ట వేయడం కేవలం పోలీస్ బాధ్యత మాత్రమే కాదని అది ప్రతి ఒక్క పౌరుని బాధ్యతని, ఇది దేశ భవిష్యత్తు కావున కలిసికట్టుగా డ్రగ్స్‌కి వ్యతిరేకంగా పోరాడి డ్రగ్స్ మహమ్మారిని తరమి కొట్టాలని, దీనికి ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ కోరారు. డ్రగ్స్ సరఫరా చేసిన వాడిని నార్కోటిక్ చట్టం ప్రకారం కేసులు విధిస్తామని ఎస్పీ తెలియజేశారు. ములుగు జిల్లా పోలీస్ వారికి డ్రగ్స్ సంబంధిత సమాచారం అందించడానికి 8712670120 నంబర్‌కి కాల్ చేసి తెలియజేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి ములుగు మహేష్ గితే బాబా సాహెబ్ ఐపిఎస్, ఏస్పీ ఏటూరునాగారం శివం ఉపాధ్యాయ ఐపీఎస్, డిఎస్పీ ములుగు రవీరందర్, డిఎస్పీ డిసిఆర్బ రాములు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**నల్లబెల్లి, ఆగస్టు 3, ప్రభాతవార్త**

ఇటీవల మృతి చెందిన మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన శనిగరం రవి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు 7వేల ఆర్థిక సహాయం అందించి వారి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షుడు కుసుంబ రఘుపతి, మండల మాజీ ప్రధాన కార్యదర్శి ఓరుగంటి రాజు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ములక రాజేష్, భూమ శంకర్, మాజీ ఎంపిటిసి మరపాక పోషాలు, కోడెపాక రాజు, కోడెపాక పోషాలు, గురుకుంట్ల కొమ్రయ్య, శనిగరం సదయ్య, తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి

**దుగ్గొండి, ఆగస్టు 3, ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన ఎర్రల్ల యాకయ్య ఇటీవల మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని కుమారులు ఎర్రల్ల బాబు వెంకటేశ్వర్లు శనివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి, వేముల ఇంద్రదేవ్, పెండెం రామానందం, పార్వతమ్మ, కొలగాని రవి, కొలిపాక బిక్షపతి తదితరులు పాల్గొన్నారు. కాగా మండలంలోని అడవిరంగాపురం గ్రామానికి చెందిన పాలకుర్తి నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృదుని కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శించి ఓదార్చారు. ఈ పరామర్శలో సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, కర్ణకంటి పార్వతమ్మ, అనుముల రాజిరెడ్డి, దంజ్యానాయక్, మట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం -పచ్చదనం విజయవంతం చేద్దాం

## నగర మేయర్ గుండు సుధారాణి

## అధికారులతో మేయర్ సమన్వయ సమావేశం



**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్,ప్రభాతవార్త**

ఈ నెల 5 నుంచి 9 వరకు నిర్వహించనున్న 'స్వచ్ఛదనం -పచ్చదనం' కార్యక్రమాన్ని కార్పొరేటర్ల సమన్వయంతో ప్రజలను భాగస్వాములు చేస్తూ విజయవంతం చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ నిర్వహణపై బల్దియా ప్రధాన కార్యాలయంలో మేయర్ శనివారం అన్ని విభాగాల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.
మేయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశా నిర్దేశంలో రాష్ట్రంలో పారిశుధ్యం పచ్చదనాన్ని పెంచడమే లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వ హించేందుకు బల్దియాలోని 66 డివిజన్లకు బృందాలను బల్దియా కమిషనర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ బృందాలు క్షేత్రస్థాయిలో రూపొందించిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు సక్రమంగా అమలయ్యేలా అంకిత భావంతో కృషి చేయాలని మేయర్ సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఒక్కోరోజు ఒక్కో విన్నూత కార్యక్రమాన్ని నిర్ధేశించిన నేపథ్యంలో ఆయా రోజుల్లో సంబంధిత కార్యక్రమాలు నిర్వహించి ప్రతిరోజు నివేదించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి బల్దియా వ్యాప్తంగా ఉన్న 66 డివిజన్లక ప్రత్యేక అధికారులను నియమంచడం జరిగిందన్నారు. స్థానిక డివిజన్ కార్పొరేటర్ల సహకారంతో వార్డు ఆఫీసర్ల ఆర్‌పిలను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వం సూచించిన కార్యక్రమాలు విజయవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. డెంగ్యూ, మలేరియా, తడిపొడి చెత్త సేకరణ, శిథిల భవనాల తొలగింపుపై ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణి చేస్తూ పరిశుభ్రతపై నగర ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు.

ఈ సమావేశంలో ఇన్‌చార్జి అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి, ఎస్సీలు, ప్రవీణ్ చంద్ర, రాజయ్య, సిఎంహెచ్ఓ డా.రాజేష్, సిటీ ప్లానర్ శైలజ, హార్టికల్చర్ అధికారి రమేష్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ప్రసన్న రాణి, టిపిఆర్ఓ రాజేష్, పన్నుల అధికారి శ్రీనివాస్, మెప్మా టిఎంసి రమేష్, సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హనుమకొండ ఏసీపీ కార్యాలయం తనిఖీ చేసిన సిపి

**వరంగల్ క్రైమ్, ఆగస్టు 03, ప్రభాతవార్త :**

వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం హనుమకొండ ఏసీపీ కార్యాలయంను తనిఖీ చేశారు. ఈ తనిఖీ కోసం వెళ్ళిన పోలీస్ కమిషనర్‌కు ఏసీపీ దేవేందర్ రెడ్డి పుష్పగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ కార్యాలయం పనితీరుకు సంబంధించి వివిధ పోలీస్ రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ముఖ్యంగా ఏసీపీ పరిధిలోని దర్యాప్తు కేసుల స్థితిగతులతో పాటు నేరస్తుల అరెస్టు సంబందించిన అంశాలపై పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ ఏసీపీకి పలు సూచనలు చేస్తూ ఏసీపీ స్థాయి అధికారి పరిధిలోని పోలీస్ స్టేషన్ల అధికారులు, సిబ్బంది పనితీరుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయడంతో కేసుల్లో దర్యాప్తు వేగవంతంగా జరిగేందుకు స్టేషన్ అధికారులకు సహకారం అందించాలని. ప్రధానంగా రౌడీ షీటర్ల వ్యవహారంపై నిరంతరం నిఘా



పెట్టడంతో పాటు, కొత్తగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిపై నూతనంగా రౌడీషీట్లు తెరవాలని. గతంలో జరిగినచోరీ కేసులను పరిష్కరించడంతో పాటు చోరీలను కట్టడి చేయడం ప్రత్యేక దృష్టి పెట్టాలని. అలాగే శాంతి భద్రతలకు సంబంధించి నిరంతరం పర్యవేక్షణ చేస్తూనే అప్రమత్తంగా వుండాలని పోలీస్ కమిషనర్ ఏసీపీ తెలిపారు. ఈ తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమాతో పాటు హనుమకొండ డివిజనల్ పరిధిలోని ఇన్స్‌పెక్టర్లు సత్యనారాయణరెడ్డి, సతీష్, సంజీవ పాల్గొన్నారు.

# బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

**దుగ్గొండి, ఆగస్టు 3, ప్రభాతవార్త**

బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యవంతంగా ఉంటారని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. శివాజీనగర్ గ్రామంలో శనివారం అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ర్యాలీ చేశారు. అనంతరం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే పిల్లలు ఆరోగ్యవంతంగా ఎదుగుదల వస్తుందన్నారు. గ్రామాల్లో ఆశా కార్యకర్తలు, ప్రజలకు సీజనల్ వ్యాదులపై అవగాహన పరచాలన్నారు. చిన్నపిల్లలకు పల్స్‌పోలియో టీకాలు వేయించే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దుర్గా, సిహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, పిహెచ్ఎన్ మనోజ, ఏఎన్ఎం సునీత, సరిత, అంగన్‌వాడి సూజర్‌వైజర్ జయరాణి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

**దుగ్గొండి, జులై 3, ప్రభాతవార్త**

మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దుగ్గొండి ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఆర్‌సి బుక్కులు తప్పకుండా ఉండాలన్నారు. పొల్యూషన్ వాహన పత్రాలు కలిగి ఉండాలన్నారు. నెంబర్ లేని బండి కనిపిస్తే సీజ్ చేస్తామన్నారు. వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనం నడుపాలన్నారు.



ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణం చేస్తే ప్రమాదాలు జరుగుతాయన్నారు. చిన్నపిల్లలు వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మండల హెడ్‌కోటర్ మేయిన్‌సెంటర్ల యందు వాహనాలు నో పార్కింగ్ జోన్లలో పెట్టకూడదన్నారు. వాహనదారులు ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలుపరాదన్నారు. ద్విచక్ర వాహనదారులు పార్కింగ్ ప్లేస్‌లోనే నిలుపాలన్నారు. హైవే రోడ్డుపై నిలుపరాదన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు.

# డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డోర్ స్టిక్కర్ల ఆవిష్కరణ

**వరంగల్ క్రైమ్, ఆగస్టు 03, ప్రభాతవార్త :**

గంజాయి, డ్రగ్స్, మాదకద్రవ్యాలకు దూరంగా యువత ఉండాలని హనుమకొండ జిలీల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్ పిలుపు ఇచ్చారు. శనివారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రూపొందించిన డోర్ స్టిక్కర్స్ ఆవిష్కరణ చంద్రశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత గంజాయి డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని డివైఎఫ్ఐ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.



# వరంగల్ వార్త

# ఎఫ్‌టిఎల్ పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణాల తొలగింపు

## గ్రేటర్ వరంగల్ సిటీ ప్లానర్ శైలజ





**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ఆగస్టు 03, ప్రభాతవార్త**

హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్సు ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు, పోలీసులు వారి సహకారంతో గత కొన్ని రోజులుగా నగరంలోని ఎఫ్‌టిఎల్ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలపై బల్దియా ఉక్కుపాదం మోపింది. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం జిడబ్ల్యుఎంసి పరిధిలోని ఎఫ్‌టిఎల్ పరిధిలో గల 19 అక్రమ నిర్మాణాలను తొలగించడం జరిగింది. బల్దియా సిటీ ప్లానర్ శైలజ సారధ్యంలో కోట చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో 4 చిన్న వడ్డేపల్లి చెరువు ప్రాంతంలో 8 నిర్మాణాలతో పాటు హన్మకొండ జిల్లా పరిధి బంధం చెరువు ఎఫ్‌టిఎల్‌లో ఉన్న 7 నిర్మాణాలైన ఎసిసి షెడ్లతో పాటు ప్రహారీ గోడలను తొలగించడం జరిగిందని సిట్లీ ప్లానర్ శైలజ తెలిపారు.

# ఎమ్మార్వో సర్వేపై పేదల ఆశలు

## సర్వేతో కబ్జాదారుల్లో కలవరం

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ఆగస్టు 03, ప్రభాతవార్త**

వరంగల్ నగరం దేశాయిపేట పరిధిలోని 306 సర్వేనెంబర్ సబ్ డివిజన్లలోని సీలింగ్ భూమి అన్యాక్రాంతంపై క్షేత్రస్థాయిలో పూర్తి సర్వే నిర్వహించి సమగ్ర నివేదికను కలెక్టర్‌కు సమర్పిస్తామని శుక్రవారం ఎమ్మార్వో ఇక్బాల్ వార్త పత్రిక ద్వారా తెలిపారు. ఈ ప్రకటనతో సీలింగ్ భూముల్లో కబ్జాలకు పాల్పడిన వారు అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిలో కలవరం మొదలైంది. ఇందుకు భిన్నంగా దేశాయిపేటలోని స్థానికులు, దళిత సంఘాలు ఎమ్మార్వో సర్వ ప్రకటనపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మార్వో స్పందించడం ద్వారా ఎన్నో ఏండ్లుగా పేద దళితులు గూడు కోసం పట్టాలు పొంది స్థలాల కోసం ఎదురు చూస్తున్న స్థానికుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయని తెలిపారు. ఇన్నేళ్లుగా పట్టాలు పొందిన కుడా స్థలాల కోసం స్థానిక ప్రజాప్రతినిధులు చుట్టూ తిరిగినా ఫలితం శూన్యమన్నారు. రాజకీయ నాయకులు అభివృద్ధి పేరుతో స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ స్థానిక నాయకులతో చేతులు కలిపి కొంతమంది దళారులు దేశాయిపేట పరిధిలోని కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములు, సీలింగ్ భూములు ఉండగా అందులో అప్పటి రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై కొన్ని ఎకరాలు కబ్జా చేశారని స్థానిక దళితులు వాపోతున్నారు. ఈ సీలింగ్ భూముల లెక్క సమగ్ర సర్వేతో తేలిపోతుందని, దీంతో కబ్జాదారులకు శిక్ష పడడం ఖాయంగా కనిపిస్తోంది.



# “సుప్రీం” తీర్పు చారిత్రాత్మకమైనది

- ఎస్సీ వర్గీకరణపై 30ఏళ్ల పోరాటం ఫలించింది
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

__ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :__

షెడ్యూల్ కులాల వర్గీకరణపై సుప్రీం తీర్పు చారిత్రాత్మకమైనదని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం జనగామ పట్టణంలోని ఎస్‌ఎంఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగపరమైన హక్కును కల్పిస్తూ తీర్పు ఇవ్వడం సంతోషకరమని, ఈ తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. 1994జూలైలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాల వర్గీకరణ ఉద్యమం ప్రారంభమైందని, నాటినుంచి నేటి వరకు ఎస్సీ వర్గీకరణపై చేస్తున్న పోరాటంలో తానున్నానని, దండోర ఉద్యమానికి అన్నిరకాల సహాయ సహకారాలు అందించామన్నారు. రాజకీయంగా అనేక విమర్శలు ఎదుర్కొన్న ప్రతిపక్ష దాడులు సైతం ఎదుర్కొన్నామన్నారు. వర్గీకరణ న్యాయబద్ధమైనది, చట్టబద్ధమైనది డాక్టర్ బీఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగ స్ఫూర్తికి లోబడి ఉందని వాదించామన్నారు. మూడు దశాబ్దాల కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన అన్ని ప్రభుత్వాలు వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మాణాలు కూడా చేశారన్నారు. సమాజంలో ఉన్న అన్నివర్గాల మతాలకు సంబంధించిన ప్రజలు దండోరా ఉద్యమమనే సామాజిక ఉద్యమంగా భావించి మాదిగ మాదిగ ఉపకులాలకు రిజర్వేషన్లు అన్యాయం జరిగింది సరిచేయాలంటే వర్గీకరణ ఒక్కటే పరిష్కారమని మద్దతు పలికారన్నారు. దండోర ఉద్యమానికి మద్దతు ఇచ్చిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కడియం పేర్కొన్నారు.



**- ఉద్యమంలో అమరులకు నివాళులు..:**

ఎస్సీ వర్గీకరణపై చేసిన ఉద్యమంలో కొంతమంది అమరులయ్యారని, వారికి ప్రతీ ఒక్కరూ నివాళులర్పించాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. తాను సాంఘిక సంక్షేమ మంత్రిగా ఉన్నప్పుడే వర్గీకరణకు చట్టబద్ధత లభించిందని కడియం అన్నారు. వర్గీకరణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అమలైంది షెడ్యూల్డ్ కులాలను ఏబీసీడీలుగా వర్గీకరించి ఆ జీవో ఆధారంగా ఆయా కులాలకు న్యాయం జరిగే విధంగా వాళ్ల వాటా వాళ్లు పొందేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాలుగేళ్లపాటు అమలు చేశారన్నారు. 2004లో సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడంతో రాష్ట్రాలకు వర్గీకరణ చేసే అవకాశం లేదని ఆ జీవోను రద్దుచేశారన్నారు. ఉషా మేదర్ కమిషన్ వర్గీకరణ న్యాయబద్ధమే రాజ్యాంగ సవరణ ద్వారానే చేయాలని ఉషా మహిళా కమిషన్ కూడా నివేదిక ఇచ్చిందన్నారు. సుప్రీం కోర్టులో ఉన్న ఐదువేల మంది న్యాయమూర్తులు గత ఏడాది తీర్పు ఇచ్చారన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాఒఇగా ఎస్సీ వర్గీకరణను సమర్థించడం హర్షణీయం అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణను, సుప్రీం తీర్పును సమర్థించడం ఇంతకుముందు ఇచ్చిన జాబ్ నోటిఫికేషన్లకు సైతం ఆర్డినెన్స్ జారీచేసి అమలు చేస్తామనడం హర్షణీయమని కడియం అన్నారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా వర్గీకరణ అమలయ్యే విధంగా ఆర్డినెన్స్ కూడా తీసుకొచ్చి మాదిగ మాదిగ ఉపకులాలకు ఉద్యోగ విషయంలో న్యాయం చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారన్నారు. కేంద్రం నుంచి బడ్జెట్ తీసుకరావాల్సిన అవసరం ఉందని కడియం ఉద్ఘాటించారు. ఈ తీర్పును కొంతమంది వ్యతిరేకిస్తూ మాట్లాడుతుండడం హాస్యాస్పదమన్నారు. ఏడుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం తీర్పు దీనిని గౌరవించాల్సిన అవసరమన్నారు. జనాభా ప్రాతిపదికన షెడ్యూల్డ్ కులాలకు 18శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, ప్రస్తుతం 15శాతం అమలవుతున్నాయన్నారు. 18 శాతంలో మాదిగర ఇతర ఉపకులాలకు జనాభా ప్రాతిపదికన ఆ ఫలాలు పొందే ప్రయత్నం చేస్తే అందరికి లాభం చేకూరు తుందన్నారు. షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన రిజర్వేషన్లను 18శాతం పెంచడంలో జరిగే పోరాటంలో తాను అన్నివేళలా ముందుంటానని ఎమ్మెల్యే కడియం హామీ ఇచ్చారు. దళిత జాతి సమగ్ర అభివృద్ధికోసం కలిసి ముందుకు నడుద్దాం అన్నారు. సమావేశంలో నాయకులు గుడి వంశీధర్‌రెడ్డి, బొల్లంపల్లి నాగేందర్, బోయిని రాజు, నామాల బుచ్చయ్య, లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, కొల్లూరి శివ, మాసాన్‌పల్లి లింగాజీ, దూసరి గణపతి, ఋషిగంపల ఆంజనేయులు, పోరెడ్డి మల్లారెడ్డి, తీగల శ్రీనివాస్‌గౌడ్, గుర్రం బాలరాజు, గంగాధర్ లింగాలఘణపురం మండల మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధరణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



- సీసీఎల్‌ఏ కమిషనర్ నవీన్‌మిట్టల్

__జనగామ కలెక్టరేట్, ఆగస్టు 3 ప్రభాతవార్త :__

ధరణి పెండింగ్ దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని సీసీఎల్‌ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ సూచించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై శనివారం హైదరాబాద్ సీసీఎల్‌ఏ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ధరణి సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా రూపొందించిన నూతన ఆర్‌ఓఆర్ ముసాయిదా బిల్లు -2024పై ప్రజల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించేందుకు సీసీఎల్‌ఏ వెబ్‌సైట్ ద్వారా అవకావం కల్పించడం జరిగిందని వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా కమిషనర్ నవీన్‌మిట్టల్ వెల్లడించారు. ఈనెల 2వ తేదీనుంచి 23వ తేదీ వరకు ఈ ముసాయిదా బిల్లుపై ప్రజలు ఎవరైనా తమ అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియచేవచ్చునన్నారు. అనంతరం ఆయా మండలాల తహాసీల్దార్‌లకు కలెక్టర్ ఆదేశాలు జారీచేస్తూ జిల్లాలోని బచ్చన్నపేట, లింగాలఘణపురం, రఘునాథపల్లి, చిల్పూరు, పాలకుర్తి మండలాల్లో ధరణి సమస్యలు అధికంగా ఉన్నాయని, సమస్యల పరిష్కారానికి ప్రతీ సోమవారం మండల స్థాయి గ్రీవెన్స్ నిర్వహించి జిల్లాస్థాయి గ్రీవెన్స్‌కు తరలించాలన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ధరకాస్తులను ప్రణాళికాబద్ధంగా పరిష్కరించాలని, సీసీఎల్‌ఏ కమిషనర్ సూచనల మేరకు త్వరగా పూర్తిచేయాలని సూచించారు. కాగా, ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్రస్థాయిలో ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పిస్తున్న ఆర్జీలను ఆయా శాఖలకు బదిలీచేయడం జరుగుతుందని, వీటిని ప్రాధాన్యతతో సత్వర పరిష్కారం జరిగేలా చూడాలని కలెక్టర్ తహాసీల్దార్‌లకు సూచించారు. ఆర్జీల పరిష్కారానికి చేపట్టిన చర్యలు తెలియచేస్తూ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసే సమయంలో వివిధ అంశాలను సవివరంగా పేర్కొనాలని తెలిపారు. ఏదైనా ఆర్జీని తిరస్కరిస్తే అందుకు గల కారణాలను పొందుపర్చాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్‌రోహిత్‌సింగ్, ఆర్డీవో డీఎస్.వెంకన్న, సంబంధిత అధికారులు, ఆయా మండలాల తహాసీల్దార్లు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

__చిల్పూరు, ఆగస్టు 3 ప్రభాతవార్త :__

చిల్పూర్ మండలంలో చిన్నపెండ్యాలలో తాళ్లపల్లి కౌసల్య అనారోగ్యంతో మృతిచెందగా కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించారు. అనంతరం వెంకటాద్రిపేటలో వారం క్రితం కాంగ్రెస్‌నాయకుడు నోముల రమేష్ రోడ్డునరపమాదంలో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గడ్డమీది సురేష్, మామిడాల లింగారెడ్డి, పొట్లపల్లి శ్రీధర్‌రావు, పోలాపెల్లి రంజిత్‌రెడ్డి, చల్ల మహేందర్‌రెడ్డి, బొమ్మశెట్టి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## శాతాపురంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు

__పాలకుర్తి, ఆగస్టు 3 ప్రభాతవార్త :__



పాలకుర్తి మండలం శాతాపురం గ్రామంలో సీజనల్ వ్యాధులపట్ల గ్రామప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రోగాలబారిన పడకుండా ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతను పాటిస్తూ ఇంటి చుట్టుపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈరవెన్ను క్లస్టర్ ఏఎన్ఎం జి.సునీత అన్నారు. మండలంలోని శాతాపురం గ్రామంలో ఏఎన్ఎం సునీత శనివారం ఆశ కార్యకర్తలతో కలిసి వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వ్యక్తిగత పరిశుభ్రత, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. కాచి వడపోసిన నీటిని తాగాలని, ఆహారపదార్థాలపై ఈగలు, దోమలు వాలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈసందర్భంగా రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సునంద, ఆశ కార్యకర్తలు పి.సుమలత, కె.మంజుల, బి.పద్మ తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మబాలలో హరితహారం

__బచ్చన్నపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త :__



బచ్చన్నపేట మండలం చిన్నరాంచర్ల మొండికుంట స్టేజీవద్ద గల బిషప్ తుమ్మబాల హైస్కూల్ పాఠశాల ప్రాంగణంలో హరితహారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రెవరెంట్ ఫాదర్ వై.బాల మాట్లాడుతూ పచ్చని చెట్లే ప్రగతికి మెట్లు, మొక్కలు లేనిదే ఈ భూగోళంపై జీవం మనుగడలేదని, అందుకే ప్రతీ ఒక్కరూ మొక్కలను పెంచాలని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అశోక్, భాస్కరాచారి, ఫర్జానా, శాంత టీచర్, మిగతా ఉపాధ్యాయులు, విద్యార్తులు పాల్గొన్నారు.

## గోదావరి జలాలతో చెరువులను నింపాలి

__బచ్చన్నపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త :__



గోదావరి జలాలతో చెరువులను నింపాలని మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలోనే అత్యంత కరువు ప్రాంతమైన బచ్చన్నపేట మండలంలో సరైన వర్షం కురువక భూగర్భజలాలు అడుగంటి చెరువులు సైతం ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని, తద్వారా పంటలు ఎడిపోయి రైతులకు తీవ్రనష్టం వాటిల్లుతుందని అన్నారు. గోదావరి నీటితో మండలంలోని చెరువులు నింపడం ద్వారా భూగర్భజలమట్టం పెరుగుతుందన్నారు. రుణమాఫీ రేషన్‌కార్డు సంబంధం లేకుండా ప్రతీ ఒక్కరికి మాఫీ చేయాలని, ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు సాగర్‌గౌడ్, అంజనేయగౌడ్, వెంకట్‌రెడ్డి, నరేందర్, యాకం రెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి

-ట్రస్ట్ నిర్వాహకులు రఫామేలు ఆదర్శ ప్రాయుడు
-ఎత్తిపోతల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యేదొంతి

చెన్నారావుపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త

గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతిగానే పనిచేస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. గ్రామానికి చెందిన నల్లగొండ జిల్లా కొండ మల్లాపల్లిలో సంజీవని చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఫాదర్ ఏటుకూరి రఫామేల్ ఆధ్వర్యంలో ఎత్తిపోతల పైపలైన్ ఏర్పాటు చేశారు. సమీపంలో పాకాల వాగు నుండి మానూరు గుట్ట వరకు రెండు కిలో మీటర్ల మేర రూ.25 లక్షలతో నిర్మించి ఉన్నారు. 45మంది పేద కుటుంబాలు రైతులకు ఈ పథకం ద్వారా లబ్ది జరుగనుంది. ముఖ్యమంత్రి విచ్చేసిన ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండు లక్షల రుణమాఫీ దేశ చరిత్రలో సువర్ణ అధ్యాయమన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని కోరుతూ ప్రజా పాలన సాగుతుందన్నారు.

-ఫాదర్ రఫామేలు ఆదర్శప్రాయుడు....

ఫాదర్‌రఫామేలు ఎంతో ఆదర్శప్రాయుడని ఎమ్మెల్యే కొనియాడారు. గతంలో సంజీవని ఆశ్రమం ద్వారా నిరుపేదలకు ఇల్లు కట్టించాడన్నారు. సేవా కార్యక్రమాలు చేపట్టి మార్గదర్శకుడు అన్నారు.

-పాపయ్యపేట వరకు డబుల్ రోడ్డు మంజూరు....



నెక్కొండ మండల ప్రధాన రహదారి నుండి త్రీరాయినిపహాడ్ మీదుగా పాపయ్యపేట బీసీ కాలనీ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం మంజూరైనట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఇందుకోసం 11 లక్షలు మంజూరు కావడం జరిగిందన్నారు. ప్రస్తుతం తాత్కాలిక మరమ్మత్తుల అనంతరం మూడు నెలల్లో శాశ్వత నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పెండెం రామానంద్, మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి రవీందర్‌రావు, మహిళా జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్‌నాయక్, బాలజోజి, వెంకటరెడ్డి, వీరారెడ్డి, యాకయ్యగౌడ్, సిద్దెన రమేష్, తప్పెట రమేష్, తూటి పావని, హరీష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏటుకూరి జయరాజు, దేవదానం, నిజం నరేష్, రాజు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడిగా శ్రీరాములు పైడి

నర్సంపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త



నర్సంపేట రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా బొజ్జా తారకం తెలంగాణ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా పరకాల మండలం వెల్లంపల్లి గ్రామానికి చెందిన శ్రీరాములు పైడిని నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జన్ను సాంబయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకేశ్వరపు రమేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జన్ను సాంబయ్య మాట్లాడుతూ శ్రీరాములు పైడి గతంలో టిడిపి హయాంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పని చేస్తూ అట్టడుగు వర్గాల ప్రజల హక్కుల సాధన కొరకు సమస్యల పరిష్కారం కొరకు అంబేద్కర్ ఆలోచన విధానాలను ప్రజలకు అందిస్తూ ప్రజల మధ్యలో ఉంటూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ప్రజల కోసం నిస్వార్థంగా పని చేస్తానని ముందుకు వచ్చి అంబేద్కర్ స్థాపించిన రిపబ్లికన్ పార్టీని నిర్మాణం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పార్టీలో చేరిన శ్రీరాములు పైడి సేవలను గుర్తించిన పార్టీ రాష్ట్ర నాయకత్వం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జై భీమ్‌తోజన్ను సాంబయ్య రాష్ట్ర అధ్యక్షులు అంకేశ్వరపు రమేష్‌లు సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

## బాలాజీ టెక్నో స్కూల్లో మాక్ ఎలక్షన్స్

నర్సంపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త



దేశ భవిష్యత్తు అంతా ఉత్తమ లక్షణాలు కలిగిన మీలాంటి యువత చేతుల్లోనే ఉందని,మంచి విద్యాబుద్ధులు నేర్చుకుని మీరంతా ఉత్తమ నాయకులుగా ఎదిగి రేపటి భారతదేశాన్ని ప్రగతి పథంలో నడిపించాల్సిన అవసరం ఉందని బాలాజీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఆండ్ర రాజేంద్రప్రసాద్ రెడ్డి అన్నారు.లక్నేపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూల్లో శనివారం జరిగిన నమూనా ఎన్నికల(మాక్ ఎలక్షన్స్) సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడారు.అనంతరం బ్యాలెట్ పేపర్స్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల విధానం పట్ల విద్యార్థులంతా సరైన అవగాహన కలిగి ఉండాలని నాయకత్వ లక్షణాలను విద్యార్థి దశ నుండే పుణికిపుచ్చుకోవాలని వారు విద్యార్థులకు సూచించారు. స్వచ్ఛమైన ఎన్నికల విధానాన్ని తలపించేలా విద్యార్థిని విద్యార్థులు ఎస్‌పిఎల్, ఎఎస్‌పిఎల్ మరియు వివిధ గ్రూప్ లీడర్స్‌గా తమ ప్రచార ఆర్భాటాన్ని ప్రదర్శించారు.వారికి కేటాయించిన ఎన్నికల గుర్తులను ప్రచారం చేసుకుంటూ తమకు ఓటు వేయవలసిందిగా తమతోటి విద్యార్థినీ విద్యార్థులను అభ్యర్థిస్తూ చాలా ఆసక్తికరంగా ఉపన్యసించారు.ఎంతో కన్నుల పండుగగా జరిగిన ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేశారు.ఈ కార్యక్రమంలో ఉపధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గుడుంబా రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు

ఖానాపురం, ఆగస్టు 3, ప్రభాతవార్త



అక్రమంగా గుడుంబా రవాణా చేస్తున్న వ్యక్తులను అరెస్టు చేసినట్లు సిఐ నరేష్‌రెడ్డి తెలిపారు. మండలంలోని అశోక్‌నగర్ సమీపంలో నాటుసారా రవాణా జరుగుతుందని ఖచ్చితమైన సమాచారం మేరకు తనిఖీలు చేపట్టగా ధరావత్‌తండాకు చెందిన ధరావత్ నరేష్ అనే వ్యక్తి వద్ద నుండి 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ శార్వాణి, సిబ్బంది, లింగేశ్వర్, సురేందర్, స్వర్ణలత, నాగరాజు పాల్గొన్నారు.

## జయముఖిలో హెటిరో ల్యాబ్స్ క్యాంపస్ ప్లేస్మెంట్స్ డ్రైవ్

చెన్నారావుపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త




మండలంలోని స్థానిక జయముకి ఫార్మసీ కళాశాలలో శనివారం ప్రముఖ ఫార్మసిటికల్ కంపెనీ హెటిరో ల్యాబ్స్ ప్రాంగణ నియామకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వాసుదేవ మూర్తి డాక్టర్ జి అనిల్ కుమార్ తెలిపారు.హైదరాబాదుకు చెందిన ప్రముఖ ఎంఎన్‌సి కంపెనీ ఎటిరో ఫార్మా కంపెనీ నిర్వహించిన ఎంపికలో ఫార్మసీ విద్యార్థులు 150మంది పైగా పాల్గొన్నారన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో ప్రతి ఒక్కరు ఇలాంటి అవకాశాలు అందిపుచ్చుకోని ప్లేస్మెంట్ సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు.కంపెనీ ప్రతినిధులు సుబ్రహ్మణ్యం రామాంజనేయులు విద్యార్థులకు మూడంచెల పరీక్షలు నిర్వహించారు.అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేశారు.ఎంపికైనా విద్యార్థులను కళాశాల డైరెక్టర్ ఎన్ చంద్రశేఖర్ రెడ్డి ఉపాధి కల్పన విభాగాధిపతి టి.అశ్విన్ కుమార్, డాక్టర్ శ్రీరామ్ అభినందించారు.

## ప్రమాదకర గుంతను పూడ్చిన వ్యాన్ డ్రైవర్లు

చెన్నారావుపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా ఉన్న గుంతను స్థానిక సిద్ధార్థ గురుకులం వ్యాను డ్రైవర్లు శనివారం పూడ్చే పనులు చేపట్టారు.నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారి మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ మరమ్మత్తు పనులు గతంలో చేపట్టిన పూర్తి కాకుండా పోయాయి.గ్రామ సమీపంలో రోడ్డు డివైడర్ వద్ద రహదారికి రెండు వైపులా పెద్ద గొయ్యిలు ఏర్పడ్డాయి.ఇట్టి గొయ్యిలతో నిత్యం ఈ మార్గం లో వెళ్లే వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో సైతం ఇదే చోటు పలు ప్రమాదాలు జరిగే ఎంతో మంది గాయపడ్డారు.అధికారులు గానీ కాంట్రాక్టర్ ప్రజా ప్రతినిధులు గాని నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సిద్దార్థ వ్యాన్ డ్రైవర్లు లక్క రాజు, పాశం మల్లికార్జున్, టేకుల స్వామి, మంచాల రాఘవులు, యాట అజయ్, అనిల్, రమేష్, ప్రశాంత్, స్వామి, యాకుబ్,అరుణ్, వెంకటేష్, స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు.సమీపంలో ఉన్నటువంటి కంకర రాళ్ల మట్టిని తెచ్చి గుంతలో వేసి చదును చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి అసంపూర్తి పనులను పూర్తి అయ్యేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## తల్లిపాలే బిడ్డకు అమృతహారం

నల్లబెల్లి, ఆగస్టు 3, ప్రభాతవార్త



తల్లిపాలు బిడ్డలకు అమృత ఆహారమని అంగన్వాడీ టీచర్లు ప్రజలకు అవగాహన కల్పించారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నల్లబెల్లి మండల కేంద్రంలోని ఆయా అంగన్‌వాడీ సెంటర్లలో పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని చేపట్టారు. తల్లిపాలలో ఉండే పోషక విలువలను తల్లులకు తెలియజేశారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లతో పాటు చిన్నారుల తల్లిదండ్రులు, బాలబాలికలు, సిబ్బంది పాల్గొన్నారు.

# మోరంచపల్లి సమస్యలను పరిష్కరించాలి

భూపాలపల్లి, ఆగస్టు03, ప్రభాతవార్త

జలప్రళయంతో దెబ్బతిన్న మోరంచపల్లి గ్రామ ప్రజలను అన్ని రకాలుగా ఆదుకోవాలని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, జిల్లా కాంగ్రేస్ నాయకులు చాడ రఘునాథ్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర మంత్రులను కోరారు.



శనివారం భూపాలపల్లి నియోజక వర్గ పర్యటనలో భాగంగా మైలారం శివారులో జరిగిన కార్యక్రమంకు హాజరైన తెలంగాణ మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఏడాది జూలై27న కురిసిన భారీ వర్షాల కారణంగా మోరంచపల్లి గ్రామంకు కొట్టుకుపోగా ప్రాణ, ఆస్తి నష్టం జరిగిందని, గ్రామస్తులు అన్ని రకాలుగా నష్టపోయినందున చర్యలు తీసుకోవాలని కోరారు. మోరంచపల్లి ఎత్తిపోతల పథకం వర్షాల కారణంగా దెబ్బతినటం వలన సుమారు 600 ఎకరాలు బీడుగా ఉన్నాయని, లిఫ్ట్ ఇరిగేషన్ రిపేర్ చేసేందుకు నిధులను విడుదల చేయాలని, అనాటి వర్షాల కారణంగా ఇండ్లు దెబ్బతిన్నందున మా గ్రామంను ప్రత్యేకంగా గుర్తించి 300 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. భవిష్యత్‌లో ఇటువంటి ముప్పు రాకుండా మోరంచవాగుకు మూడు కిలోమీటర్ల మేర కటకట్టను మంజూరు చేయించి నిధులు విడుదల చేయాలని, వరదల మూలంగా నష్టపోయిన చిన్నసన్నకారు రైతులకు సబ్సిడి మీద రుణాలు ఇప్పించాలని, రోడ్లు, సైడుకాల్వల నిర్మాణంకు నిధులు విడుదల చేయాలని చాడరఘునాథ్‌రెడ్డి కోరారు.

## శిక్షణ పొందిన మహిళలకు నైపుణ్య పరీక్ష

భూపాలపల్లి, ఆగస్టు03, ప్రభాతవార్త

భూపాలపల్లి సింగరేణి సేవా సమితి ఆద్వర్యంలో పట్టణంలోని సుభాస్‌కాలనీ పంక్షన్‌హాల్‌లో శనివారం వివిధ వృత్తి శిక్షణ కోర్సులలో శిక్షణ



పొందిన అభ్యర్థులకు నైపుణ్య పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా సేవా సమితి అద్యక్షురాలు సయ్యద్ జామబేగం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వృత్తి విద్యలో నేర్చుకున్న అంశాలను ఎప్పటికప్పుడు సాధన చేస్తూ స్వయం సంవృద్దిని సాధించాలని, ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు వ్రాయాలని సూచించారు. ఈ పరీక్షలకు పర్యవేక్షులుగా ఖాధీ విలేజ్ బోర్డు డిప్యూటి రీజనల్ ఆఫీసర్ నర్సింహామూర్తి, సింగరేణి సేవా సమితి కో ఆర్డినేటర్ శివకుమార్, నరేష్, లేడీస్ క్లబ్ సెక్రటరీ జిఎల్ వాసవిప్రసాద్, సేవా కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ బోడ శ్యాంప్రసాద్, కో ఆర్డినేటర్ కే ప్రవీణ్‌కుమార్, కమ్యూనికేషన్ కో ఆర్డినేటర్ ఉత్తమ్‌కుమార్ మల్లిక్, సేవా కార్యదర్శి జి లక్ష్మి పాల్గోన్నారు.

## పేరు మారిస్తే ఉద్యమాలు తప్పవు

జనగామ టౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త :

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చితే ఉద్యమాలు తప్పవని జనగామ ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు హరిశ్చంద్రగుప్తా అన్నారు. ఆర్యవైశ్యసంఘం జిల్లా అధ్యక్షులు హరిశ్చంద్ర గుప్తా ఆధ్వర్యంలో శనివారం జిల్లాకేంద్రంలోని సిద్దిపేట రోడ్డులోగల మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చుతామని వేరే పేరు నామకరణం చేస్తామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల సందర్భంగా నిరసన తెలిపి గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందచేశారు. కార్యమ్రంలో జిల్లా ఆర్యవైశ్యసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

భూపాలపల్లి, ఆగస్టు03, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గని కార్మికులు ఎదుర్కోంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం



భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య కోరారు. శనివారం గని మేనేజర్ వెంకట్రావ్‌ను కలసి కార్మికులు ఎదుర్కోంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకుపోయి పరిష్కరించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫ్రీ షిఫ్టుకు హాజరైన కార్మికులను విధుల అనంతరం బయటకు రాకుండా మాన్ రైడింగ్ ఆపటం సరికాదని అట్టి విధానంను సరిచేయాలని కోరారు. ఈ విషయంలో స్పందించిన మేనేజర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. గని మేనేజర్‌ను కలసిన వారిలో ఫిట్ సెక్రటరీ అన్నాడి మల్లారెడ్డి, కేంద్ర కమిటీ నాయకులు సదానందం తదితరులు పాల్గోన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భూపాలపల్లి, ఆగస్టు03, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలోని కృష్ణకాలనీ 11 కేవీ ఫీడర్‌పై మరమ్మత్తులు చేపడుతున్నందున విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని అసిస్టెంట్ ఇంజనీర్ కే విశ్వాస్‌రెడ్డి శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుండి 11.30 వరకు మరమ్మత్తు పనులు చేపడుతున్నందున మొయిన్‌రోడ్డు, జవహర్‌నగర్, ఎంఆర్ఓ ఆఫీస్ రోడ్, రాజీవ్‌నగర్, కారల్‌మార్క్స్ కాలనీ, కృష్ణకాలనీ, యాదవకాలనీ, కేటికే 6 ఇంక్లయిన్ కాలనీలలో విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## జీవకోటి మనుగడకు ఆధారం మొక్కలు

### -ఎమ్మెల్యే కడియం శ్రీహరి

రఘునాథపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త :

జీవకోటి మనుగడకు మొక్కలే ఆధారమని నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం మండలంలోని వెల్ది గ్రామంలోని మోడల్‌స్కూల్‌లో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశానికి ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జీవకోటి మనుగడకు మొక్కలే ఆధారమని తెలిపారు. పర్యావరణ సంరక్షణ, వర్షాలు సమృద్ధిగా కురువాలని ప్రతీ ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి రక్షించాలన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదువుతూ ఉన్నతశిఖరాలు అధిరోహించాలని, పాఠశాలల్లో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని సూచించారు. విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయడానికి ఇబ్బందులుపడుతున్నారని త్వరలో డైనింగ్‌హాల్ ఏర్పాటు చేయాలని పంచాయతీరాజ్ అధికారులకు ఎమ్మెల్యే తెలిపారు. అలాగే మోడల్‌స్కూల్ ప్రధాన గేటు నుంచి హాస్టల్ వరకు సీసీరోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మోడల్‌స్కూల్‌లో వారం రోజుల్లో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలు, గడ్డి పొదలను తొలగించాలని ఆదేశించారు. పాఠశాల ఆవరణలో నాటిన మొక్కలను విద్యార్థులు అడాప్ట్ చేసుకొని రక్షించాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పింకేష్‌కుమార్, ఆర్డీవో కొమురయ్య, డీఆర్‌డీవో మొగులప్ప, డీఎల్‌పీఓ పార్థసారథి, డీఎఫ్ఓ కొండల్‌రెడ్డి, తహసీల్దార్ యుగంధర్, ఇన్‌చార్జి ఎంపీడీవో వెంకటేశ్వర్లు, నోడల్‌ఆఫీసర్ రఘునందన్‌రెడ్డి, ఏపీఎం సారయ్య, మాజీ జడ్పీటీసీలు మారజోడు రాంబాబు, బొల్లం అజయ్, లింగాల జయచంద్రారెడ్డి, మాజీఎంపీపీ మేకల వరలక్ష్మి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# జయశంకర్ వార్త



జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

## స్వచ్ఛ-పచ్ఛదనం విజయవంతం చేయాలి

### -మండల ప్రత్యేకాధికారి వినోద్‌కుమార్

బచ్చన్నపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త :

గ్రామపంచాయతీలు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛ-పచ్ఛదనం కార్యక్రమాన్ని ఈనెల 5వ తేదీనుంచి 9వ తేదీవరకు చేపట్టేందుకు అధికార యంత్రాంగం కార్యాచరణకు సిద్ధం కావాలని మండల ప్రత్యేకాధికారి తెలిపారు. ఈసందర్భంగా ఆయా రోజులలో చేయాల్సిన కార్యచరణను



ఆయన వివరించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు స్వయం సహాయక సభ్యులు యువజన సంఘాలు, గ్రామపంచాయతీ కమిటీతో సమావేశం నిర్వహించి ర్యాలీ చేపట్టాలన్నారు. ప్రభుత్వ సంస్థలు, బడుల పరిసరాలు శుభ్రం చేయాలని, వ్యక్తిగత మరుగుదొడ్ల వాడకంపై సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వలన కలిగే నష్టాలు, పారిశుధ్యం, మొక్కల పెంపుపై అవగాహన కల్పించాలని, విద్యార్థుల ఉపన్యాస, వ్యాస కథన పోటీలు నిర్వహించాలని, తాగునీటి పనుల వద్ద పరిశుభ్రత, మంచినీటి ట్యాంకుల్లో క్లోరినేషన్, ఇంకుడుగుంతల నిర్మాణం, చెరువుల, కాలువల పునరుద్దరణకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే నీటి నిల్వలపై మొరం పోయాలని, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడం, విషజ్వరాలపై సర్వే, దోమల నివారణకు చర్యలు, వీధికుక్కలపై సర్వే చేపట్టాలన్నారు. ప్రతీ ఒక్కరు నివసించే ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటాలన్నారు. విధులకు సెలవుపెట్టినా కూడా నిర్వహణలో పాల్గోనాలని లేకుంటే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్‌రాజ్, ఆదర్శపాఠవాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి, కస్తూర్బా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఐకేపీ వివోఏలు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వర స్వామి వారకళ్యాణం

చిల్పూరు, ఆగస్టు 3 ప్రభాతవార్త :

చిల్పూరు మండలకేంద్రంలో ప్రసిద్దిగాంచిన శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి సన్నిధిలో శనివారం సందర్భంగా అర్చకులు వేదమంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణంను నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు కళ్యాణాన్ని చూసేందుకు గాను వివిధ గ్రామాలు, పట్టణాలనుంచి అధికసంఖ్యలో హాజరై కన్నులార వీక్షించారు. స్వామివారి కళ్యాణం అనంతరం అన్నదాతలు హైదరాబాద్ వాస్తవ్యులు ముత్తినే వెంకటేశ్వర్లు-కనకమహాలక్ష్మి అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఈవో బి.లక్ష్మిప్రసన్న, ఆలయ చైర్మన్ మామిడాల యాదవరెడ్డి, మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# సమిష్టి భాగస్వామ్యంతో స్వచ పచ్చదనాన్ని సాధించుకుందాం

*గార్ల, ఆగష్టు3 ప్రభాతవార్త:*

ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, సమిష్టి భాగస్వామ్య కృషితోనే స్వచ్ఛదనం- పచ్చదనాన్ని సాధించుకోవచ్చని జిల్లా డిపిఓ హరిప్రసాద్ అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ మంగమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన స్వచ్ఛదనం పచ్చదనం యాక్షన్ ప్లాన్ అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల5 నుండి 9వ తేది వరకు ఐదురోజుల పాటు మండలంలో వీధులు, బహిరంగ ప్రదేశాలు, ప్రభుత్వసంస్థలు, పాఠశాలలు, అంగన్‌వాఆడి సెంటర్లు, హాస్టల్స్, పిహెచ్‌సిలు, బస్‌సెంటర్లు, తదితర ప్రదేశాలను శుభ్రపరచడం జరుగుతుందన్నారు. వాటర్‌ట్యాంకుల శుద్దీకరణ, ప్లాస్టిక్ వాడకంపై ప్రజలకు పూర్తి అవగాహన కార్యక్రమాలు చేపట్టి అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రతి



ఒక్కరు విధిగా భాగస్వాములు కావాలని పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అందుకు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ సుధాకర్‌నాయక్, మండల అధికారులు వసుంధర, సజన్‌స్వరూప్, నరేందర్, ఇస్మాయిల్‌బేగ్, కిషన్‌నాయక్, పంచాయితీల కార్యదర్శులు, తదితరులున్నారు.

## గుడుంబా కాచినా, విక్రయించినా జైలుకే

-మరిపెడ సిఐ హతిరాం



**మరిపెడ,ఆగస్టు3,ప్రభాతవార్త** ప్రజలు గుడుంబా కాచినా, విక్రయించినా జైలుకు పంపుతామని మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.హాతిరాం హెచ్చరించారు. శనివారం మండలంలోని గిరిపురం శివారు పూసలతండాలో గుడుంబా స్థావరాలపై సిబ్బందితో కలసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 500లీటర్ల బెల్లం పానకాన్ని ద్వంసం చేసి, 30లీటర్ల నాటుసారాయిని స్వాదీనపర్చుకొని బాధ్యులైన నలుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం గిరిజనులకు అక్రమ వ్యాపారాలపై అవగాహన కల్పిస్తూ ప్రజలు చట్టానికి లోబడి తమ జీవితాలను సుఖవంతంగా జరుపుకోవాలన్నారు. అతి తక్కువ టైంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురాశతో అక్రమాలకు పాల్పడొద్దన్నారు. మీ ప్రాంతాల్లో ఎవరైనా అక్రమ వ్యాపారాలైన బెల్లం, రేషన్‌బియ్యం, గంజాయి లాంటి వ్యాపారాలకు పాల్పడితే సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ దాడుల్లో ఎస్సై సంతోష్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అడపిల్లలకు చట్టం అండగా ఉంటుంది

-సీనియర్ సివిల్ జడ్జి సురేష్

**మహబూబాబాద్,ఆగస్టు3,ప్రభాతవార్త** ఆడపిల్లలకు చట్టం ఎల్లప్పుడు అండగా ఉంటుందని మహబూబాబాద్ సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. శనివారం స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, కళా శాలలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ ఆడప్లిలకు నిత్యజీవితంలో అవసరమయ్యే మహిళా చట్టాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. చట్టపరంగా ఎలాంటి న్యాయ సహాయం కావాలన్నా న్యాయ సేవాధికారి సంస్థ తలుపుతట్టవచ్చున్నారు. అమ్మాయిలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వాట్సప్, ఫేస్‌బుక్ వంటి వాటిని ఉపయోగించే సమయంలో జాగ్రత్త వహించాలన్నారు. వ్యక్తిగత ఫొటోలు సోషల్‌మీడియాలో పెట్టవద్దని సూచిం



చారు. అదేవిధంగా ఫోక్సో చట్టం, బాలకార్మిక చట్టం, బాల్య వివాహాలు, మహిళా అక్రమ రవాణా తదితర ఆకృత్యాల గురించి వివరించినట్లు తెలిపారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపల్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## బెల్లయ్యనాయక్‌ను కలసిన పద్మాబాయి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు3,ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ ట్రైబల్ కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్‌ను హైద్రాబాద్‌లో శనివారం మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా నాయకురాలు లకావత్ పద్మాబాయి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బెల్లయ్యనాయక్ మా జాతిలో పుట్టడం మాకేంతో గర్వకారణం అన్నారు. మట్టిలో మాణిక్యం లాంటి వ్యక్తి బెల్లయ్య



నాయక్ అని కొనియాడారు. కాంగ్రెస్‌పార్టీ కష్టకాలంలో కూడా పార్టీని అంటిపెట్టుకొని ఉన్న బెల్లయ్యనాయక్ శ్రమను పార్టీ అధినాయకత్వం గుర్తించి ఎస్టి చైర్మన్ పదవి ఇచ్చిందని ఈ సందర్భంగా ఆమె హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ అధినేత సోనియాగాంధీ, రాహుల్‌గాంధీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మురళీకృష్ణ కుటుంబాన్ని పరామర్శించి మాజీ ఎమ్మెల్యే

**బయ్యారం,ఆగస్టు3,ప్రభాతవార్త** మండలంలోని కస్తూరి నగరం గ్రామంలో బానోత్ మురళీకృష్ణ నానమ్మ ఇటీవల మృతిచెందగా శనివారం ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆమె వెంట మండలపార్టీ అధ్యక్షుడు తాతా గణేష్, సొసైటి ఉపాధ్యక్షులు గంగుల సత్యనారాయణ, భూక్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ విస్తరణ అధికారుల బదిలీలు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు3,ప్రభాతవార్త*

జిల్లాలో వ్యవసాయ విస్తరణ అధికారుల బదిలీలు చేపట్టినట్లు జిల్లా వ్యవసాయ అధికారి కె.అభిమన్యుడు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక రైతువేదిక వద్ద వ్యవసాయ అధికారి గోపి ఆధ్వర్యం లో బదిలీలను ఆన్‌లైన్‌లో నిర్వహించడం జరిగిందన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రేడ్-1, గ్రేడ్-2 వారు 40శాతం లోపు ఉన్న వారు బదిలీలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిఏ లక్ష్మి నారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయ సూపరింటెండెంట్ నాగరాజు,ఎవో తిరుపతిరెడ్డి, వ్యవసాయ అధికారులు, ఎఈవోలు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## వైన్‌షాపులో ఛోరి, నిందితుడిని గుర్తించిన పోలీసులు

*గార్ల, ఆగష్టు3 ప్రభాతవార్త:*



దుండగుడు ఓవైన్‌షాపులో చొరబడి దొంగతనానికి పాల్పడిన సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి జరిగింది. ఎస్సై ఎన్. జీనత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని డోర్నకల్ వెళ్ళే రోడ్‌మార్గంలోని వైన్‌షాపులో షాపు నిర్వహకులు రోజులాగానే వైన్‌షాపు వ్యవహారం ముగించుకొని తాళాలువేసుకొని వెళ్ళి శనివారం వైన్ షాపులోపటికి రాగానే వెనక భాగంలో ఉన్న తలుపుకు రాడ్ తొలగించి ఉండటం, షాపుకౌంటర్‌లో సుమారు 3వేలరూపాయల నగదు, లెనోవా ల్యాప్‌టాప్, సిసిపుటేజీ డివిఆర్,లు చోరికి గురైనట్లు గుర్తించామని వీటి విలువ సుమారు 24,500 ఉంటుందని నిర్వహకులు పిర్యాదులో పెర్కొన్నారని తెలిపారు. ఈవిషయమై షాపును పరిశీలించి జిల్లా క్లూస్‌టీంను పిలిపించి దొంగతనానికి సంబంధించిన ఆధారాలను సేకరించడం జరిగిందన్నారు. వైన్‌షాపుకు సమీపంలో డివిఆర్‌ను గుర్తించి సిసి పుటేజీని పరిశీలించగా ఛోరికి పాల్పడిన వ్యక్తి చింత అశోక్‌గా గుర్తించినట్లు, వైన్‌షాపు నిర్వహకులు అర్వపల్లి శివ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై తెలిపారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో పాడిఆవు మృతి

*మరిపెడ,ఆగస్టు3,ప్రభాతవార్త*



విద్యుదాఘాతంతో పాడి ఆవు మృతి చెందిన సంఘటన మండలం లోని వీరారం తండా శివారు బాల్యతండా పరిధిలో శనివారం చోటు చేసుకుంది. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ తక్కువ ఎత్తులో ఉండడంతో మెతకు వెళ్లిన ఆవుకు కరెంట్ వైర్లు తగిలి అక్కడికక్కడే మృతిచెందింది. సుమారు రూ.80వేలు విలువ చేసే పాడిఆవు మృతిచెందడంతో బాధిత రైతు బోడ అమర్‌సింగ్ కన్నీటిపర్యాంతమయ్యారు. విద్యుత్ అధికార్లకు పలుమార్లు మొరపెట్టుకున్నా వైర్లను సరిచేయలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిరుపేద రైతుకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని తండావాసులు కోరుతున్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు3,ప్రభాతవార్త*

నేడు మున్సిపాలిటి పరిధిలో సాయిమందిర్ ఫీడర్ లైన్ మీద ఉన్న చెట్టు కొమ్మలను కొడుతున్నందున విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని ఎఈ నవ్యశ్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7గంటల నుండి 10గంటల వరకు మున్సిపాలిటిలోని పులిగోపాల్‌నగర్, బందం చెరువు, రెడ్డిబజార్, ప్రభుత్వ ఆసుపత్రి, రామమందిర్, కురవిగేట్, అయ్యప్పనగర్, సాలార్‌తండలలో విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని ప్రజలు సహకరించాలని కోరారు.

## నేడు ప్రకృతి ప్రేమికుల రాష్ట్రసదస్సు

**మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,ఆగస్టు3,ప్రభాతవార్త** నేడు మున్సిపాలిటి పరిధిలోని ఇందిరానగర్ కాలనీ పాఠశాల ప్రాంగాణంలో ప్రకృతి ప్రేమికుల తెలంగాణ రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న శనివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ జిల్లాల నుండి పర్యావరణ ప్రేమికులు హాజరవుతారని తెలిపారు.

## మండల ప్రధాన కార్యదర్శిగా యాకుబ్‌రెడ్డి

నెల్లికుదురు, ఆగష్టు 3,ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ మండల ప్రధాన కార్యదర్శిగా బుర్రి యాకుబ్‌రెడ్డిని,కోశాధికారిగా గణేష్‌ను ఏకగ్రీవంగా నియామకం చేసినట్లు జిల్లా,మండల ఫెడరేషన్ అధ్యక్షులు ప్రవీణ్, రాజేశ్వర్‌రావులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన యాకుబ్‌రెడ్డితోపాటు గణేష్‌ను మండల కేంద్రంలోని రైతు వేధిక భవపంలో మండలంలోని వివిద గ్రామ పంచాయతీలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు శాలువాతో నన్మానించి. శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమేష్,సంపత్,పిట్టల మణిదీఫ్,అశోక్,మురళి,అరుణ,అశ్వని,ముఖేష్,నరేష్,రవితేజ,చందన,శరత్, సునిత,సలుగు శోభ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లం పానకం ద్వంసం,గుడుంబా పట్టివేత : ఎస్సై రమేష్‌బాబు

నెల్లికుదురు/ఇనుగుర్తి, ఆగష్టు 3,ప్రభాతవార్త



మండలంలోని మర్రికుంట తండ,మీఠ్యా తండాలో శనివారం పోలీసులు జరిపిన మెరుపు దాడుల్లో బెల్లం పానకంతోపాటు గుడుంబాను పట్టుకుని ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...మండలంలోని మర్రికుంట తండ,మీఠ్యా తండాల్లో గుడుంబా స్దావరాలపై తాము సిబ్బందితో కలిసి నిర్వహించిన మెరుపుదాడుల్లో గుగులోతు అరుణ,గుగులోతు లక్పతి,గుగులోతు రాజమ్మ ఇండ్ల వద్ద నిల్వ ఉన్న 35వందల లీటర్ల బెల్లం పానకంను పట్టుకుని ద్వంసం చేయగా,వారివద్ద నుండి 30లీటర్ల గుడుంబాను పట్టుకుని ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## న్యాయవ్యవస్థను సద్వినియోగం చేసుకోవాలి

చిన్నగూడూరు,ఆగస్టు3,ప్రభాతవార్త



రైతులు తొర్రూరు పట్టణం నందు ఉన్న ఉచిత న్యాయసేవ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు కోర్టు జడ్జి మట్ట సరిత అన్నారు.శనివారం మండలకేంద్రంలోని దాశరథి ప్రాంగాణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రైతు సంక్షేమ పథకాలు, నకిలీ విత్తనాలు, ఎరువులను గుర్తించుట, రైతు పంటకు ఇన్సూరెన్స్ చేయించుట, వినియోగదారుల ఫోరం, పిర్యాదులు చేయట గురించి న్యాయసేవా కేంద్రంలో తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఎవో పూల్‌సింగ్, ఎస్సై ఝూన్సీ, రైతులు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు

## రామాలయంలో విద్యుత్ మోటర్ చోరి

చిన్నగూడూరు,ఆగస్టు3,ప్రభాతవార్త

మండలకేంద్రంలోని రామాయలంలోని విద్యుత్ మోటర్ శుక్రవారం రాత్రి సమయంలో చోరికి గురైనట్లు సమాచారం. స్థానికులు, ఆలయానికి వచ్చే భక్తులు చందాలు వేసుకొని ఏర్పాటు చేసుకున్న మోటర్ చోరికి గురికావడంతో ఆశ్చర్యానికి గురయ్యారు. దేవాలయంలోని కైంకర్యాలకు ఈ మోటర్ ద్వారా నీరు సరఫరా చేయడం జరుగుతుంది. నిఘా వ్యవస్థ సరిగాలేకపోవడంతో చోరికి గురైందని పలువురు చర్చించుకుంటున్నారు. ఇట్టి విషయంపై రామాలయ పాలకమండలి సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో మోటర్ చోరికి గురైనట్లు పిర్యాదు చేస్తామని తెలిపారు.



## గ్రామాభివృద్ధికి చేయూత ట్రాక్టర్ యూనియన్ చేయూత

చిన్నగూడూరు,ఆగస్టు3,ప్రభాతవార్త

మండలకేంద్రంలోని గంగాభవాని ట్రాక్టర్ యూనియన్ ద్వారా శనివారం గ్రామంలోని వీదులలో ఉన్న గుంతలలో డస్ట్ పోయించి బురదమయమైన వీదులను శుభ్రం చేయడంలో ట్రాక్టర్ యూనియన్ సభ్యులు పాటుపడ్డారు. స్థానిక ముదిరాజ్ బజార్, ముత్యాలమ్మగుడికి వెళ్లే రోడ్డు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి వెళ్లే రోడ్డులో డస్ట్ పోయించి తమవంతు సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా గంగాభవాని ట్రాక్టర్ యూనియన్ సభ్యులకు గ్రామస్థులు అభినందనలు తెలిపారు.



## పడమటిగూడెంలో ఉచిత వైద్యశిబిరం

నర్సింహులపేట,.ఆగష్టు 3, ప్రభాతవార్త




మండలంలోని పడమటిగూడెం గ్రామంలో జన వికాససేవా సంస్ద ఆధ్వర్యంలో మెడికల్ మల్టీస్పెషాలిటీ అస్పత్రి సహాకారంతో ఉచిత వైద్య ఆరోగ్య శిభిరాన్ని నిర్వహించారు.ఈ శిభిరంలో 180మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందచేశారు.ఈ సంస్ద డెవలప్‌మెంట్ కోఆర్డీనేటర్ సుఖన్య మాట్టాడుతూ...వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు కోట నరేష్,రాము, కిరణ్,సందీఫ్,రాధాకృష్ణ,దేవి,నిఖిత, గ్రామ కార్యదర్శి ఉపేందర్‌రెడ్డి, గ్రామస్తులు నాగలక్ష్మి,వెంకన్న,దేవేందర్,స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రిం తీర్పు తీరిత్రాత్మకమైంది

కురవి,ఆగస్టు3,ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణపై సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమైందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శనివారం మండలపార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దశాబ్ధాల కాలంగా ఎస్సి వర్గీకరణ కోసం ఎమ్మార్పిఎస్ చేస్తున్న న్యాయమైన పోరాటాన్ని మొదటి నుండి సిపిఐ స్పష్టమైన వైఖరితో మద్ధతు తెలుపుతుందన్నారు. ఇటీవల సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పుతో ఎస్సీలలోని ఆయా వర్గాలకు సరైన న్యాయం జరుగుతుందన్నారు.



సుప్రింకోర్టు తీర్పుకు అనుకూలంగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే వర్గీకరణ చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కరణం రాజన్న, కన్నె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పదు

నర్సింహులపేట,.ఆగష్టు 3, ప్రభాతవార్త



ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పదని పిఅర్‌టియు మండల అధ్యక్షులు పూర్ణచందర్ అన్నారు. శనివారం మండలంలోని మండలంలోని బోడ్కా తండా,గోల్ తండాల పాఠశాలల్లో ఎచ్‌ఎం మహిపాల్ ఆద్వర్యంలో అత్మీయ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బదిలిపై వెళ్తున్న ఉపాద్యాయులు శ్రీనివాస్,ఉపేందర్,రిజ్వాన,వివిద పాఠశాలలకు చెందిన ఉపాద్యాయులు కొండ సంజీవ, కరుణాకర్‌రెడ్డి, కల్పన, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ అధ్యక్షులు తీజోరి,సిఅర్‌పిలు శేషుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు 'ఆమృత ఆహారం'

నెల్లికుదురు, ఆగష్టు 3, ప్రభాతవార్త



తల్లిపాలే బిడ్డకు అమృత ఆహారమని,అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించడంలో బిడ్డలో వ్యాధి నిరోదకత పెరుగడంతోపాటు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఏసిడిపిఓ విజయలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేధిక భవనంలో మండల స్దాయి తల్లిపాల వారోత్సవాలను నిర్వహించగా,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ....ప్రభుత్వం తల్లిపాల పాముఖ్యతను తెలుపుతూ ఈ నెల 1 నుండి మహిళా శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో వారం రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్న క్రమంలో మండల కేంద్రంలో శనివారం మండలంలోని అంగన్‌వాడీల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు నాగమణి,విజయ అంగన్‌వాడీ టీచర్లు మద్ది విజయ,ఐ పద్మ,ఎన్ శ్రీలక్ష్మి,పి రాజేశ్వరీ,లక్ష్మి నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్ధావరాలపై పోలీసుల దాడులు

-టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్

**మహబూబాబాద్,ఆగస్టు3,ప్రభాతవార్త** మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు శనివారం గుడుంబా స్థావరాలపై విస్తృతంగా దాడులు నిర్వహించినట్లు టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్ తెలిపారు. పట్టణంలోని శివారు కాలనీలు, తండాల్లో దాడులు నిర్వహించి 5లీటర్ల సారాయిని సీజ్ చేసి 150లీటర్ల బెల్లంపానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. బాధ్యులైన ఒక వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అక్రమ వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని సిఐ హెచ్చరించారు. మీ ప్రాంతాలలో అక్రమ వ్యాపారాలకు పాల్పడే వారి వివరాలు తెలియజేయాలని చెప్పిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆర్ట్స్ కళాశాలలో క్లీన్ అండ్ గ్రీన్

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 3 ప్రభాతవార్త :

ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రతీ శనివారం నిర్వహించే పర్యావరణ పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా శనివారం కళాశాలలోని సైన్స్ విభాగాల ల్యాబ్‌ల ముందున్న చెత్తాచెదారాలను, ల్యాబ్ పరిసరాలను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతి ఆధ్వర్యంలో ఉద్యోగస్తులు, విద్యార్థులు పర్యావరణ పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసదర్భంగా ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ కేయూ సూచించిన విధంగా ప్రతీ శనివారం కళాశాలలో పర్యావరణ పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా వర్షాకాలం కారణంగా చెత్తాచెదారం పేరుకపోతే దోమలు, ఇతర కీటకాలు వృద్దిచెందడానికి అవకాశం ఉంటుందని ప్రతీ విభాగం ముందు విద్యార్థులు అధ్యాపకుల సహకారంతో పర్యావరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.



**-కేయూ క్యాంపస్‌లో క్లీన్ అండ్ గ్రీన్..:**

విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఆదేశాల మేరకు క్యాంపస్‌లో, బయట వివిధ కళాశాలలు, విభాగాలు, కార్యాలయాలలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేశారు. అదేవిధంగా రూఫ్‌టాప్‌లను కూడా శుభ్రం చేసి నీళ్లు నిల్వకుండా పనులు చేశారు. క్యాంపస్‌లోని లైబ్రరీ, పొలిటికల్ సైన్స్, వ్యాయామ కళాశాల, యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఇతర విభాగాలు కూడా ఉన్నాయి.

# అక్రమ అరెస్ట్‌లతో విద్యార్థి ఉద్యమాలను ఆపలేరు

భూపాలపల్లి, ఆగస్టు03, ప్రభాతవార్త



అక్రమ అరెస్ట్‌లతో విద్యార్థి ఉద్యమాలను ఆపలేరని ఏబీవీపీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ నక్క శివాజీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రుల పర్యటనను పురస్కరించుకొని ఏబీవీపీ విద్యార్థి సంఘ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన కూడా మద్యం మీద ఉన్న శ్రద్ధ విద్య పైన లేకపోవటం సిగ్గుచేటన్నారు. విద్యా వ్యవస్థ బాగుపడాలంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని ఏర్పాటు చేసి విద్యా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల కాక కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పారిశ్రామిక ప్రాంతం భూపాలపల్లిలో మైనింగ్ కాలేజి, బీఈడీ, డైట్, ఎడ్యుకేషన్ కాలేజిలను ఏర్పాటు చేసి ఈ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలను కల్పించాలని కోరారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి

రేగొండ, ఆగస్టు 03, ప్రభాతవార్త



వ్యవసాయ పనులకు వెళ్తూ విద్యుత్ శాఖ గురై రైతు మృతి చెందిన సంఘటన రేగొండ మండల రూపిరెడ్డిపల్లి గ్రామంలో జరిగింది. గ్రామస్తుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పంచగిరి రాజు (40) తన పొలంలో గొర్రు కొట్టేందుకు సమ్మయ్య కుంట కట్టమీదుగా వెళ్తున్నాడు. ఈ క్రమంలో తన భుజంపై ఉన్న గొర్రుకు ప్రమాదవశాత్తు వేలాడుతున్న కరెంటు తీగలు తాకి విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి చిట్యాల సిఐ మల్లేష్, ఎస్సై ఎస్ రవికుమార్ చేరుకొని దర్యాప్తు చేపట్టారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం తరలించిట్లు తెలిపారు. కాగా విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం మూలంగానే రైతు మృతి చెందాడని మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తులు ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నారు. మృతుల కుటుంబానికి భార్య కవిత ఇద్దరు కుమారులు ఉన్నారు.

# మృతదేహంతో రాస్తారోకో

రేగొండ, ఆగస్టు 03, ప్రభాతవార్త



మృతుని కుటుంబానికి న్యాయం చేయాలంటూ గ్రామస్తులు పరకాల భూపాలపల్లి రహదారిపై రాస్తారోకో చేపట్టారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని మృతుని బంధువులు, గ్రామస్తులు డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వ ఎక్స్గ్రేషియాతో పాటు ఆర్థిక సాయం అందజేయాలని అన్నారు. చిట్యాల సిఐ మల్లేష్ రాస్తారోకో చేపట్టిన మృతుని బంధువులకు, గ్రామస్తులకు సర్ది చెప్పారు. విద్యుత్ అధికారులతో మాట్లాడి ఎక్స్గ్రేషియాతో పాటు ఆర్థిక సాయం అందజేయాలని అన్నారు. చిట్యాల సిఐ మల్లేష్ రాస్తారోకో చేపట్టిన మృతుని బంధువులకు, గ్రామస్తులకు సర్ది చెప్పారు. విద్యుత్ అధికారులతో మాట్లాడి ఎక్స్గ్రేషియత పాటు ఆర్థిక సాయం అందజేయాలని అన్నారు. చిట్యాల సిఐ మల్లేష్ రాస్తారోకో చేపట్టిలన మృతుని బందువులకు, గ్రామస్తులకు సర్ది చెప్పారు. విద్యుత్ అధికారులతో మాట్లాడి ఎక్స్గ్రేషియా వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. దీంతో మృతుని బంధువులు రాస్తారోకో విరమింప చేశారు.

# దళిత బంధు సాదన సమితి నాయకులు ముందస్తు అరెస్ట్

**-మంత్రులు వచ్చిన ప్రతిసారి తప్పని తిప్పలు**

మల్హర్‌రావు, ఆగస్టు 03, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో శనివారం వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు రాష్ట్ర మంత్రులు విచ్చేస్తున్న నేపథ్యంలో దళితబంధు సాధన సమితి జిల్లా నాయకులకు శనివారం తెల్లవారుజామున నాలుగు గంటలకు కొయ్యూరు పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. దీనిపై దళిత బంధు సాదన సమితి జిల్లా అధ్యక్షుడు నౌహ్వాల సంపత్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ మంత్రుల పర్యటన ఉన్న పోలీసులు అర్ధరాత్రి పట్టుకొచ్చి స్టేషన్‌లో ఉంచడం దారుణమని,తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా పోరాడుతున్న తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. అదుపులోకి తీసుకున్న వారిలో జిల్లా కోశాధికారి నారా రమేష్, కార్యదర్శి పులిగంటి రాములు తదితరులు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

# ప్రజల సహకారంతో అభివృద్ధి

కేసముద్రం రూరల్, ఆగస్టు 3, ప్రభాతవార్త




గ్రామ ప్రజల సహాయ సహకారాలతోనే తన పదవీ కాలంలో గ్రామాభివృద్ధికి కృషి చేయడం జరిగిందని మండలంలోని తాళ్లపూసపల్లి తాజామాజీ సర్పంచ్ రావుల విజితరవిచందర్‌రెడ్డి అన్నారు. గ్రామంలో శనివారం సర్పంచ్, వార్డు సభ్యులకు పదవీవిరమణ సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రావుల విజిత రవిచందర్‌రెడ్డి మాట్లాడుతూ ఊరికి సేవ చేయడం కోసం సర్పంచ్ పదవి చేపట్టి ఐదేండ్ల కాలంలో అనేక అభివృద్ధి పనులు చేశామన్నారు. పదవీకాలంలో గ్రామ వార్డు సభ్యులు, అధికారులు, పంచాయతీ సిబ్బంది ఎంతగానో సహకరించారన్నారు. గ్రామాభివృద్ధిలో తమ తల్లిదండ్రులు పేరు మీద 20గుంటల భూమిని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కోసం దానం వితరణచేసినట్లు తెలిపారు. పదవి ఉన్నా లేకున్నా గ్రామాభివృద్ధి కోసం ఎల్లవేళలా సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి రావుల నవీన్‌రెడ్డి, హైస్కూల్ హెచ్.ఎం కోట కనకయ్య, కమిటీ సభ్యులు గొర్రె వెంకన్న, ఆకుల సోమయ్య, గ్రామ ప్రత్యేక అధికారి కనకయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల, ఉపాధ్యాయ బృందం, పంచాయతీ కార్యదర్శి దర్గయ్య, సిబ్బంది, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటున్న ఎస్ఆర్ఆర్ అధినేత శ్రీనివాస్‌రెడ్డి

రాయపర్తి ఆగస్టు 3 ప్రభాతవార్త :



రాయపర్తి మండలంలోని మైలారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మూగ అమ్మాయి బోనాసి వెంకటలక్ష్మీ మరణించగా ఏ ఆపద వచ్చినా నేనున్నాను అంటూ ముందుకొచ్చి ఆదుకుంటున్న మంచి మనసున్న మహరాజు ఎస్ఆర్ఆర్‌గ్రూప్ ఆఫ్ అధినేత శ్రీనివాస్‌రెడ్డి ఈసందర్భంగా వెంకటలక్ష్మీ కుటుంబ సభ్యులకు 75కిలోల బియ్యం, నూనె పీపా అందచేశారు. ఈకార్యక్రమంలో రాయపర్తి మండలపార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, లతాకుల మధుకర్‌రెడ్డి, ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, ఇల్లంద మాజీ మార్కెట్‌చైర్మన్ ముద్రబోయిన వెంకటేశ్వర్లు, సుధాకర్, గుగూలోత్ వెంకన్న, గాడిపల్లి సారయ్య, గాడిపల్లి వెంకటయ్య, కోల సంపత్, సతీష్, గ్రామశాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి

చిట్యాల, ఆగస్టు 03, ప్రభాతవార్త



విద్యుత్ షాక్‌తో రైతు మోర్నేలా లక్ష్మారెడ్డి (30) మృతి చెందిన సంఘటన మండలంలోని ముచి నీపర్తి గ్రామ శివారు గుంట నారుపల్లిలో శనివారం జరిగింది. గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డి అనే రైతు వరి నారుకు నీరు పెట్టేందుకు వెళ్లినట్లు చెప్పారు. వ్యవసాయ పొలం వద్ద స్టార్టర్ ఆన్ చేసే క్రమంలో ఇనుప వైర్‌కు విద్యుత్ సరఫరా జరిగి లక్ష్మారెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి మల్లారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పంచనామ నిర్వహించినట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. కాగా మృతుడికి భార్య వాణిశ్రీ, కుమార్తె ఉంది. లక్ష్మారెడ్డి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఇండస్ట్రీయల్ పార్క్‌కు శంకుస్థాపన

## మంత్రులకు ఘన స్వాగతం, పెద్దఎత్తున సన్మానం.. భారీగా తరలివచ్చిన జనం

**భూపాలపల్లి, ఆగస్టు03, ప్రభాతవార్త:**
భూపాలపల్లి నియోజక వర్గ పర్యటనకు వచ్చిన తెలంగాణ మంత్రులకు శనివారం ఘన స్వాగతం పలికారు. నియోజక వర్గంలోని గణపురం మండలం గాంధీనగర్ వద్ద ఇండస్ట్రీయల్ పార్క్‌కు శంకుస్థాపన, వనమహోత్సవం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైన తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పంచాయతిరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, వరంగల్ ఎంపీ కడియం కావ్య, టీజీఐఐసి రాష్ట్ర చైర్మన్ నిర్మలజగ్గారెడ్డి, స్టేట్ ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డిలకు భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు, వర్ధన్నపేట ఎంఎల్ఎ కేఆర్ నాగరాజులు ఘనస్వాగతం పలికారు. గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణంలో భారీ గజమాలతో మంత్రులను సన్మానం చేశారు. శాలువా కప్పి బోకేలను అందజేశారు. అనంతరం హాజరైన కార్యకర్తలు, ప్రజలను ఉద్దేశించి మంత్రులు ప్రసంగించారు. భూపాలపల్లి నియోజక వర్గంలోని మైలారం గ్రామ శివారులో సుమారు 60 ఎకరాల విస్తీర్ణంలో ఇండస్ట్రీయల్ కారిడార్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ఈ ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటుతో యువతకు స్కిల్ ఇండియా ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, అందులో భాగంగా కాంగ్రేస్ ప్రభుత్వం ఇప్పటికే జాబ్ కాలండర్ ప్రకటించిందన్నారు. తెలంగాణ ప్రజలందరి దీవెనలతో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన సాగుతుందన్నారు. భూపాలపల్లి, ములుగు నియోజక వర్గాలకు సాగునీటి అవసరాలను తీర్చటానికి ప్రణాళికలు రూపొందిస్తామని, త్వరలోనే ఇరిగేషన్ మంత్రితో మాట్లాడి డిపిఆర్ తయారు చేస్తామని వెల్లడించారు. భూపాలపల్లి ఏరియా పర్యటనకు వచ్చిన మంత్రులు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి పర్యటన విజయవంతం చేసినందున పలు శాఖల అధికారులకు, ప్రజాప్రతినిధులకు, కార్యకర్తలు, అభిమానులకు, నియోజకవర్గ ప్రజలందరికి దన్యవాదములు తెలుపుతున్నట్లు భూపాలపల్లి నియోజక వర్గ ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు ప్రకటించారు.






# ఎల్‌ఆర్‌ఎస్ ద్వారా భూముల క్రమబద్దీకరణకు చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా






**జనగామ కలెక్టరేట్, ఆగస్టు 3 ప్రభాతవార్త :**
ఎల్‌ఆర్‌ఎస్ ద్వారా భూముల క్రమబద్దీకరణకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. శనివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ సమాచార శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు పురపాలక పరిపాలన, పట్టణాబివృద్ధి ప్రధాన కార్యదర్శి దానకిషోరతోపాటు ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో సరళీకృత చెల్లింపు పథకం (ఎల్‌ఆర్‌ఎస్) ద్వారా భూములు క్రమబద్దీకరణపై చేపట్టాల్సిన విధి విధానాలపై వీడియోకాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మున్సిపల్ గ్రామపంచాయతీ పరిధిలోని అక్రమ లేఔట్ల క్రమబద్దీకరణను పారదర్శకంగా చేపట్టాలన్నారు. మున్సిపాలిటీ గ్రామపంచాయతీల పరిధిలో 61వేల క్రమబద్దీకరణకు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి మార్గదర్శకాలకు అనుగుణంగా పరిష్కార దిశగా అడుగులు వేయాలన్నారు. ప్రభుత్వ భూములు కాపాడుతూనే ప్రభుత్వ అనుమతి లేని లౌఔట్లు, ప్లాట్ల క్రమబద్దీకరణను మూడు దశల్లో ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియను చేపట్టేందుకు వీలుగా కమిటీలను రూపొందించాలని, అందుకు రెవెన్యూ, మున్సిపాలిటీ ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా బృందాలుగా ఏర్పడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. క్రమబద్దీకరణ క్రమంలో తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భూముల క్రమబద్దీకరణపై జిల్లా, మండల మున్సిపాలిటీ పరిధిల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. అవసరమైతే అదనపు బృందాలకు సిబ్బందిని నియమిస్తామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, టౌన్‌ప్లానింగ్ అధికారి పాల్గొన్నారు.

# ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను పూర్తిచేయాలి

## రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క

**మహబూబాబాద్, ఆగస్టు3, ప్రభాతవార్త**
ప్రభుత్వ నిర్ధేశిత మార్గదర్శకాల ప్రకారం ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్‌లతో మాట్లాడుతూ సెంట్రల్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ద్వారా ముందస్తుగా ధరఖాస్తుల పరిశీలన చేయాలన్నారు. రాబోయే మూడు నెలల్లో ఎల్.ఆర్.ఎస్ ధరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి నాలుగు దశలలో ధరఖాస్తుల స్క్రూటిని పూర్తిచేయాలన్నారు. 2020నాటి ఎల్.ఆర్.ఎస్ ధరఖాస్తులపై ప్రజాప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వానికి నష్టం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్.ఆర్‌ఎస్‌కు సంబందించి దాదాపు 20లక్షలకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని వీటి స్క్రూటిని నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం త్వరితగితిన పూర్తిచేయాలన్నారు. ఎల్.ఆర్.ఎస్ ధరఖాస్తులపై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.-రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ 2020లో ఎల్.ఆర్.ఎస్ 25లక్షల 70వేల 708ధరఖాస్తులు వచ్చాయని వీటిలో ఇప్పటి వరకు 4లక్షల 28వేల 832ధరకాస్తులు స్క్రూటిని చేసి 60వేల 213ధరఖాస్తులు ఆమోదించి భూములను క్రమబద్దీకరణ చేశామని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ మొదటి దశలో సర్వే నెంబర్ వారిగా సంబందిత రెవెన్యూ గ్రామం, మున్సిపాలిటిలలో టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ నీటిపారుదలశాఖ అసిస్టెంట్ ఇంజనీర్లతో ఏర్పాటు చేసిన బృందానికి ధరఖాస్తులు చేరుతాయని, రెండవ దశలో రోడ్ల వెడల్పు ఓపెన్ స్పెస్, లేఔట్ పాటించారని అని పరిశీలంచడం, మూడవ దశలో ధరఖాస్తులను స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ దృవీకరిస్తారని తెలిపారు. ఇట్టి ధరకాస్తులను మార్చి2025 నాటికి పూర్తిస్థాయిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సవ్‌టోప్పో, డేవిడ్, జెడ్పిసీఈవో నర్మద, ఆర్డీవోలు అలివేలు, ఏడి సర్వేల్యాండ్ అధికారి నర్సింహమూర్తి, పంచాయతీ అధికారి హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రవీందర్, వివిధ మున్సిపాలిటిల కమిషనర్లు, ఈఈలు పాల్గొన్నారు.



# తల్లిపాలే బిడ్డకు ప్రాణ రక్ష

**నెక్కొండ, ఆగస్టు 3, ప్రభాతవార్త**
తల్లిపాలే బిడ్డకు ప్రాణ రక్షకవచం లాగే పనిచేస్తాయని అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ అర్చన అన్నారు. అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని వెంకటాపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఇందులో పాల్గొన్న వైద్యాధికారిని ర్యాలీ అనంతరం మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు వెంటనే తల్లిపాలను తాగించాలన్నారు. వాటి ద్వారా వ్యాధి నిరోదక శక్తి పెరుగుతుందన్నారు. అలాగే గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటూ బిడ్డలను ఆరోగ్యవంతులుగా చేయాలన్నారు. గ్రామంలో వైద్య శిబిరం కాగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ధ్వర్యంలో గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు వైద్యాధికారి తెలిపారు. 85మందిని పరీక్షించి మందులు పంపిణి చేయడం జరిగిందన్నారు. పలువురికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి అనారోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమాదేవి, పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్ ఉమా, ఏఎన్ఎం ప్రభా ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# సమాజహితం కోరేవారు ఎప్పుడూ ఆనందంగా ఉంటారు

## ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**పాలకుర్తి, ఆగస్టు 3 ప్రభాతవార్త :**
సమాజహితం కోరేవారు ఎప్పుడూ ఆనందంగా ఉంటారని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. పాలకుర్తి మండలకేంద్రంలో మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో శనివారం కేజీబీవీ లో డ్యూయల్ డెస్కులను అందచేసే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాల్గొని ప్రారంభించారు. అనంతరం మండలంలోని ప్రభుత్వ స్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు, అలాగే జిల్లాలోని అన్ని కేజీబీవీల మొదటి ర్యాంక్ వచ్చిన వారికి మొత్తం 34మందికి మెరిట్ అవార్డ్స్ అందచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్‌ను స్థాపించి ఎందరికో సహాయ సహకారాలు అందిస్తున్న వ్యవస్థాపకులు గంట రవీందర్, సభ్యులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియచేశారు. నేటి బాలలే రేపటి పౌరులు అని నెహ్రూ అన్నట్లు మధ్యతరగతి విద్యార్థులకోసం ప్రభుత్వ హాస్టల్ వసతి కల్పించి విద్యాబుద్దులు నేర్పించి ఎదుగుదలకు గురుకుల పాఠశాలలు ఎంతగానో దోహదం చేస్తున్నాయన్నారు. బడ్జెట్‌లో విద్య, వైద్యం వ్యవసాయం మీదే ఎక్కువ బడ్జెట్ కేటాయించామన్నారు. గత ముప్పై సంవత్సరాలుగా స్వచ్ఛంద ప్రజాసేవలో ఉన్నామని, ప్రజాసేవకే రాజకీయాలలోకి వచ్చామన్నారు. నిరంతరం నియోజకవర్గ అభివృద్ధికే పాటుపడుతున్నామని యశస్వినిరెడ్డి అన్నారు. పదిమందికి చేసే సహాయంలో మనసు తృప్తితో పాటు ఆనందం, గౌరవం ఉంటుందన్నారు. కార్యక్రమంలో డీఈవో కె.రాము, ఎంపీడీఓ రాములు, ఎంఎల్ఓ పోతుగంటి నర్సయ్య, ఎస్ఓ నలిని, అధికారులు, ఉపాధ్యాయ బృందం, మాజీ ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

